జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 28 మార్చి 2026 | సంపుటి : 16 | సంచిక : 244 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## కవిత కొత్త పార్టీ ఏర్పాటుకు ముహూర్తం ఫిక్స్

- తన కొత్త రాజకీయ పార్టీపై క్లారిటీ ఇచ్చిన కవిత
- ఏప్రిల్ 25న ఉదయం 10 గం.కు నూతన రాజకీయ పార్టీ స్థాపన
- మేడ్చల్ మునీరాబాద్‌లో ప్రకటిస్తామని వెల్లడి

## లాక్‌డౌన్ విధించం..

- టీమిండియాగా పనిచేసి గడ్డు కాలాన్ని అధిగమిద్దాం!
- లాక్‌డౌన్ విధించాలనే ఆలోచనే తమకు లేదు
- వ్యాపార స్థిరత్వం, ఇంధన భద్రతపై ఎల్జీ, సీఎంలకు కీలక సూచనలు
- గ్యాస్, పెట్రోల్, ఎరువుల సరఫరాపై ఆరా తీసిన ప్రధాని పరస్పర సహకారం, సత్వర స్పందనతో వ్యవహరించాలి
- మార్చి ఆరంభం నుంచి యుద్ధం పర్యావసానాలను మంత్రుల బృందం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది






## భారత్, చైనా కఠోర శ్రమ వల్లే అద్భుతమైన అభివృద్ధి

- ఇతరుల దయ వల్ల కాదు
- డ్రాగన్ రాయబారి
- 14వ చైనా- భారత్ యువజన చర్చల కార్యక్రమంలో పాల్గొన్న చైనా రాయబారి జు ఫీహాంగ్ కీలక వ్యాఖ్యలు



# భానుడు భగభగ

## రాష్ట్రంలో ముదురుతున్న ఎండలు

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో పెరుగుతున్న ఎండల తీవ్రత
- 40 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం
- పలు జిల్లాల్లో జల్లులు కూడా కురవొచ్చన్న వాతావరణ శాఖ
- తెలంగాణలో ఉష్ణోగ్రత వివరాలు

హైదరాబాద్

ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురవడంలో గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించినా, మళ్లీ రెండు రోజుల నుంచి భానుడు భగభగమంటున్నాడు. పలు ప్రాంతాల్లో ఎండతో పాటు ఉక్కపోత కూడా పోస్తోంది. ఎండల తీవ్రతపై హైదరాబాద్?లోని భారత వాతావరణ కేంద్రం (ఐఎమ్?డీ) పలు జిల్లాల్లో ఆరెంజ్?, ఎల్లో అలర్ట్?లు జారీ చేసింది. ప్రధానంగా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. అయితే, కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో పాటు తేలిక పాటి వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలియజేశారు. రెండు, మూడు రోజుల నుంచి భానుడి ప్రతాపంతో రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సాధారణం కంటే ఒకటి నుంచి రెండు - మిగతా3లో



## నగరంలో రూ.26 కోట్ల భారీ స్కామ్

- ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ పేరుతో మోసాలు
- ఈ జాగ్రత్తలు తప్పనిసరి!
- హైటెక్ సైబర్ ముఠా మోసం
- నలుగురి అరెస్టు పరారీలో మరో ఇద్దరు
- వైవన్ గేమ్ పేరుతో ఉన్న నకిలీ గేమింగ్ వెబ్‌సైట్‌తో కోట్లు కాజేసిన ముఠా

హైదరాబాద్


ఆన్‌లైన్‌లో గేమింగ్ పేరుతో రూ.26 కోట్లకు పైగా కొల్లగొట్టిన హైటెక్ సైబర్ ముఠా గుట్టును హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు రట్టు చేశారు. వేర్వేరు రాష్ట్రాల్లో ఉంటూ కార్యకలాపాలు నిర్వహించే ముఠాలోని నలుగురిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. సైబర్‌క్రైమ్ డీసీపీ అరవింద్‌బాబు తెలిపిన ప్రకారం హైదరాబాద్‌లోని పద్మారావునగర్‌కు చెందిన రాజేశ్ వెంకటరామన్ (48), - మిగతా3లో



## రష్యా నుంచి ఐదు ఎస్-400లు, 60 సైనిక రవాణా విమానాలు

- రూ.2.38 లక్షల కోట్లతో కొనుగోళ్లకు డీఏసీ పచ్చజెండా
- ఇండియా మిలిటరీ ప్రొక్యూర్‌మెంట్
- రూ.2.38 లక్షల కోట్లతో కొనుగోళ్లకు డీఏసీ ఆమోదం

## సవాళ్ల సమయంలోనే నాయకత్వ పటిమ బయటపడుతుంది



- పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోంది
- క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరం
- భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది

అమరావతి

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థి తుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు. " అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి. భారత్ మాత్రం ప్రజా ప్ర యోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి ఏపీ మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు - మిగతా3లో



## బైకర్ తాప్సీకి పవన్ కల్యాణ్ అభినందనలు

- బుల్లెట్‌పై ఆరోగ్య యాత్ర, 50 వేల కిలోమీటర్ల లక్ష్యం
- మంగళగిరి పార్టీ కార్యాలయంలో పవన్‌ను కలిసిన బైకర్ తాప్సీ ఉపాధ్యాయ
- ఊబకాయం నివారణపై అవగాహన కల్పిస్తూ యాత్ర
- మిషన్ హెల్తీ లక్ష్యంతో చేపట్టిన యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించిన పవన్

## డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణం

- ప్రాథమిక విచారణలో తేల్చిన పోలీసులు
- రాంగ్ లేన్‌లో డ్రైవింగ్, మితిమీరిన వేగం వల్లే ప్రమాదం
- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా తేల్చిన పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు



అమరావతి

మార్కాపురం బస్సు ప్రమాదానికిబస్సు డ్రైవర్ నిర్లక్ష్యం ప్రధాన కారణమని పోలీసు, అగ్నిమాపక శాఖలు ప్రాథమిక విచారణలో తేల్చాయి. రోడ్డులో 'ఎస్' ఆకారంలోని మూల మలుపు వద్ద డ్రైవర్ మితిమీరిన వేగంతో వెళ్లడంతో పాటు నిద్రమత్తులో ఉండడంతో, రాంగ్ లేన్‌లోకి వెళ్లి ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టినట్లు సమాచారం. ఫలితంగా మంటలు చెలరేగి, 14 మంది ప్రాణాలు కోల్పోయారు. టిప్పర్ వాహనం సరైన లేన్‌లో స్థిరంగా వస్తున్నప్పటికీ బస్సు డ్రైవర్ నిద్రమత్తు, రాంగ్‌లేన్‌లో వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. టిప్పర్ డ్రైవర్ ప్రమాదాన్ని నివారించేందుకు తన వాహనాన్ని కుడివైపు తిప్పగా, బస్సు నేరుగా టిప్పర్ డీజిల్ ట్యాంకును ఢీకొట్టింది. ఫలితంగా ట్యాంకులోని డీజిల్ బస్సుపైకి చిమ్మడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. పోలీసుల విచారణలో, బస్సు డ్రైవర్‌కు లేన్ సెన్స్ లేకపోవడం, రోడ్డు మార్కింగ్‌లపై అవగాహన తక్కువగా ఉండటం కూడా ప్రమాదానికి ఒక - మిగతా3లో

# భారత్, చైనా కఠోర శ్రమ వల్లే అద్భుతమైన అభివృద్ధి

భారత్- చైనా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు డ్రాగన్? రాయబారి షు ఫీహాంగ్. గత కొన్ని దశాబ్దాలుగా భారత్, చైనా సాధించిన అద్భుతమైన అభివృద్ధి ఇతరుల దయ వల్ల కాదని, వారి కఠోర శ్రమ వల్లేనని వెల్లడించారు. బీజింగ్ ఆర్థిక ఎదుగుదలకు బయటి శక్తులే కారణమన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. అమెరికా ఉప విదేశాంగ మంత్రి క్రిస్టోఫర్ లాండౌ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన ఈ మేరకు స్పందించారు. గతంలో చైనాకు అమెరికా అందించిన ఆర్థిక మద్దతు ఒక పొరపాటు అని, ఢిల్లీ విషయంలో వాషింగ్టన్ దానిని పునరావృతం చేయదని లాండౌ అన్నారు.

14వ చైనా- భారత్ యువజన చర్చల కార్యక్రమంలో పాల్గొన్న చైనా రాయబారి దేశం పేరు ప్రస్తావించకుండా అమెరికాను పరోక్షంగా విమర్శించారు. కొన్ని శక్తులు చైనా- భారత్ సామరస్యంగా జీవించడాన్ని కోరుకోవడం లేదని చెప్పారు. ఈ విభేదాల నుంచి లాభం పొందాలనే ఆశిస్తున్నాయని, అందుకే చైనా ముప్పు అనే ముసుగులో వీటిని పెంచుతున్నాయని అభిప్రాయపడ్డారు. భారత్, చైనాలు తమ సొంత ప్రయత్నాల ద్వారా అభివృద్ధిని సాధించాలని, అదే సమయంలో పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని కొనసాగించాలని చెప్పారు. ఒకరి విజయానికి మరొకరు మద్దతు ఇచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలుగా, ప్రధాన వర్ధమాన ఆర్థిక వ్యవస్థలుగా చైనా-భారత్ సంబంధాలు ద్వైపాక్షిక పరిధిని దాటిపోయాయని అన్నారు. వీటికి ముఖ్యమైన ప్రపంచ, వ్యూహాత్మక ప్రాముఖ్యం ఉందని




అభిప్రాయపడ్డారు. "గత కొన్ని దశాబ్దాలుగా చైనా- భారత్ రెండూ అద్భుతమైన అభివృద్ధిని సాధించాయి. ఈ విజయాలు మన ప్రజల కఠోర శ్రమ, వివేకం, ప్రపంచ సహకారంతోనే సాధ్యమయ్యాయి. ఇవి ఎంతమాత్రం ఇతరుల దయ ఫలితం కాదు. చైనా- భారత్? విడదీయలేని పొరుగు దేశాలు. ఇరుపక్షాలు మంచి పొరుగు మిత్రులుగా, భాగస్వాములుగా ఉంటూ ఒకరి విజయానికి ఒకరు సహాయపడాలి. డ్రాగన్- ఏనుగు కలయికను సాకారం చేసుకోవడమే సరైన ఎంపిక అవుతుంది. అయితే, చైనా- భారత్? సామరస్యంగా జీవించడాన్ని కొందరు ఇష్టపడరు. వారు ఉద్దేశపూర్వకంగా మన మధ్య ఉన్న విభేదాలను పెంచి పోషిస్తుంటారు. 'చైనా ముప్పు' అనే పదాన్ని అతిగా ప్రచారం చేస్తూ మన రెండు దేశాల మధ్య ఉన్న విభేదాల నుంచి లాభం పొందాలని ఆశిస్తున్నారు. ఇలాంటి సంక్లిష్ట, మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో యువత స్వతంత్రంగా ఆలోచించి వారి అబద్ధపు ప్రచారాల నుంచి బయటకు రావాలి."

"కజాన్, టియాంజిన్‌లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీల మధ్య జరిగిన సమావేశాల తర్వాత చైనా- భారత్ సంబంధాలు పునఃప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఇరు దేశాల సంబంధాలు అభివృద్ధికి చేరుకున్నాయి. వివిధ రంగాల్లో పరస్పర సహకారంతో సానుకూల పురోగతి సాధించాయి. భవిష్యత్తులో చైనా- భారత్ సంబంధాల అభివృద్ధికి కేవలం మన నాయకుల వ్యూహాత్మక మార్గదర్శకత్వం మాత్రమే కాకుండా, ఇరు దేశాల ప్రజల మధ్య పరస్పర అవగాహన కూడా అవసరం."అని షు ఫీహాంగ్ అభిప్రాయపడ్డారు.

"అస్థిరతలతో కూడిన ప్రపంచంలో ఏకపక్షవాదం, సంరక్షణవాదం పెరుగుతున్నాయి. ఆధిపత్యవాదం, అధికార రాజకీయాలు ప్రబలి ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. గ్లోబల్ సౌత్‌లో ముఖ్య సభ్యులుగా ఉన్న చైనా, భారత్? ఈ విషయంలో సమన్వయంతో బలోపేతం చేసుకోవాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను సంయుక్తంగా పరిరక్షించాలి. గ్లోబల్ సౌత్‌ను మరింత అభివృద్ధి దిశగా నడిపించాలి. శాంతియుత సహజీవనం, పరస్పర అభ్యసనం అనే విధానాన్ని మనం ముందుకు తీసుకువెళ్లాలి. ప్రపంచం తిరిగి అరాచక పాలనలోకి జారిపోకుండా నిరోధించాలి." అని షు ఫీహాంగ్ చెప్పారు.

# రష్యా నుంచి ఐదు ఎస్-400లు, 60 సైనిక రవాణా విమానాలు

ఐదు రష్యన్ ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు, 60 మధ్యతరహా సైనిక రవాణా విమానాల కొనుగోలు ప్రతిపాదనలకు భారత రక్షణ శాఖకు చెందిన అత్యున్నత నిర్ణయాధికార సంస్థ డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) ఆమోదం తెలిపింది. రక్షణ దళాల పోరాట సామర్థ్యాన్ని పెంచేందుకు మొత్తం రూ.2.38 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ఈ కొనుగోళ్లు చేసేందుకు అనుమతులను మంజూరు చేసింది. శుక్రవారం రోజు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన డీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు, సైనిక రవాణా విమానాలను కొంటామనే సమాచారాన్ని భారత రక్షణ శాఖ ధ్రువీకరించినప్పటికీ, ఎన్నెన్ని కొనుగోలు చేయనున్నారు అనే దానిపై క్లారిటీని ఇవ్వలేదు.

**రక్షణశాఖ ప్రకటనలోని కీలక అంశాలు ఇవే!**

శుక్రవారం జరిగిన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) సమావేశంలో తీసుకున్న నిర్ణయాల వివరాలతో రక్షణ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

భారత వాయుసేన కోసం మధ్య తరహా రవాణా విమానాల కొనుగోలుకు డీఏసీ పచ్చజెండా ఊపింది.

ఏఎన్32, ఐఎల్76 రకాల పాత తరం సైనిక రవాణా విమానాల స్థానంలో అధునాతన మధ్య తరహా రవాణా విమానాల కొనుగోలుకు అనుమతి లభించింది.

ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థల కొనుగోలు, రిమోట్‌గా నడిపించే స్ట్రైక్ విమానాల కొనుగోలు, ఎస్‌యూ-30 ఏరో ఇంజిన్ భాగాల పునరుద్ధరణ కోసం ప్రతిపాదనలకు డీఏసీ ఆమోదం తెలిపింది.

శత్రుదేశాల దీర్ఘ శ్రేణి వైమానిక దాడులను ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు ఎదుర్కొంటాయి.

రిమోట్‌గా నడిపించే స్ట్రైక్ విమానాలు ఎదురుదాడి, సమన్వయ వైమానిక కార్యకలాపాలకు ఉపయోగపడతాయి. స్టెల్త్ ఇంటెలిజెన్స్, నిఘా, గూఢచార కార్యకలాపాలకు వీటిని వాడొచ్చు.

సుఖోయ్ - 30 ఏరో ఇంజిన్ విమానాలు, వాటి విడిభాగాల పునరుద్ధరణ చేయిస్తే ఆయా విమానాల సేవా కాలం మరింత పెరుగుతుంది.

భారత సైన్యం కోసం ఎయిర్ డిఫెన్స్ ట్రాక్డ్ సిస్టమ్, ఆర్మర్డ్ పియెర్సింగ్ ట్యాంక్ అమ్మ్యూనిషన్, హై కెపాసిటీ రేడియో రిలే, ధనుష్ గన్ సిస్టమ్, రన్ వే ఇండిపెండెంట్ ఏరియల్ సర్వైలెన్స్ సిస్టమ్‌లను కొనేందుకు డీఏసీ ఆమోదం తెలిపింది.

ఎయిర్ డిఫెన్స్ ట్రాక్డ్ సిస్టమ్ అనేది లైవ్‌లో ఎయిర్ డిఫెన్స్ కంట్రోల్, రిపోర్టింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. హై కెపాసిటీ రేడియో రిలే అనేది నమ్మదగిన, కచ్చితమైన కమ్యూనికేషన్‌లకు ఉపయోగకరంగా ఉంటుంది.

ధనుష్ గన్ సిస్టమ్ అనేది అన్ని రకాల భూభాగాలలో ఎక్కువ



దూరంలోని లక్ష్యాలను ఛేదించే విధ్వంసక శక్తిని, కచ్చితత్వాన్ని కలిగి ఉంటుంది. ఇది భారత ఫిరంగి దళాల సామర్థ్యాలను పెంచుతుంది.

రన్‌వే స్వతంత్ర వైమానిక నిఘా వ్యవస్థ అనేది సైనిక యూనిట్లకు నిఘా సామర్థ్యాలను అందిస్తుంది.

ఆర్మర్డ్ పియెర్సింగ్ ట్యాంక్ అమ్మ్యూనిషన్ అనేది యుద్ధ ట్యాంక్‌లోని మందుగుండు సామగ్రి శక్తిని మరింత పెంచుతుంది.

**ఆపరేషన్ సిందూర్ వేళ ఎస్-400 సత్తా**

2025 మే 7 నుంచి 10 వరకు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌పై భారత సైన్యం ఆధిపత్యాన్ని చలాయించడానికి ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ఎంతో దోహదం చేసింది. దీంతో ఆపరేషన్ సిందూర్ ముగిసిన కొన్ని నెలల తర్వాత భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. అదనంగా ఇంకో ఐదు ఎస్-400లను కొనాలని డిసైడ్ చేసింది. అంతకుముందు 2018 సంవత్సరంలోనూ 5 బిలియన్ డాలర్లతో ఐదు ఎస్-400 వ్యవస్థల కోసం రష్యాకు భారత్ ఆర్డర్లు ఇచ్చింది. ఎస్-400లను కొంటే, కౌంటరింగ్ అమెరికాస్ అడ్వర్సరీస్ త్రూ శాంక్షన్స్ యాక్ట్ (జాఛాఛాఛా) ద్వారా ఆంక్షలను విధిస్తామని అమెరికా హెచ్చరించినా ఆనాడు భారత్ పట్టించుకోలేదు. ఇప్పటికే మూడు ఎస్-400 స్క్వాడ్రన్‌లను భారత్‌కు రష్యా అందించింది. ఇంకో రెండు ఎస్-400 స్క్వాడ్రన్‌లు భారత్‌కు అందాల్సి ఉంది. ఈ తరుణంలో మరో ఐదు ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలను కొనేందుకు భారత్ సిద్ధం కావడం గమనార్హం. గతంలో ఎస్-400లను కొన్నప్పుడు అమెరికా ఆంక్షల బెదిరింపులను భారత్ లెక్కచేయలేదు. దీనితో అమెరికా ఆంక్షల ఊసెత్తలేదు. కనుక ఇకపైనా అలాంటి సమస్య తలెత్తకపోవచ్చని భారత్ అంచనా వేస్తోందని పరిశీలకులు అంటున్నారు.

**మరో 60 సీ-130 జే సూపర్ హెర్క్యులస్ విమానాలు**

భారత వాయుసేన ఇప్పటికే పన్నెండు సీ-130 జే సూపర్ హెర్క్యులస్ సైనిక రవాణా విమానాలను వినియోగిస్తోంది. శుక్రవారం డీఏసీ ఆమోదం లభించడంతో త్వరలో మరో 60 సీ-130 జే సూపర్ హెర్క్యులస్ విమానాలను కొంటారని తెలుస్తోంది. వీటిలో 12 విమానాలను ఎగరడానికి సిద్ధంగా ఉన్న (ఫ్లై అవే) స్థితిలో కొంటారు. మిగతా 48 విమానాలను భారతదేశంలోనే ఉత్పత్తి చేయనున్నారు. ఈ రకం విమానాలను భారత్‌కు విక్రయించేందుకు లాక్‌హీడ్ మార్టిన్(అమెరికా), ఎంబ్రాయర్ (బ్రెజిల్), ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ (ఐరోపా) పోటీ పడుతున్నాయి. సీ-130 జే సూపర్ హెర్క్యులస్ విమానాలను లాక్‌హీడ్ మార్టిన్, కేసీ -390 విమానాలను ఎంబ్రాయర్, ఎ-400ఎం విమానాలను ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ తయారు చేస్తున్నాయి.

**ఏకంగా 503 ప్రతిపాదనలకు ఆమోదం**

2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల కొనుగోళ్లకు సంబంధించిన రూ. 6.73 లక్షల కోట్లు విలువైన 55 ప్రతిపాదనలకు డీఏసీ ఆమోదం తెలిపింది. ఇప్పుడు రూ. 2.28 లక్షల కోట్లు విలువైన ఇంకో 503 ప్రతిపాదనలకు సంబంధించిన మూలధన సేకరణ ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఈ లెక్కన కొనుగోళ్ల కోసం రక్షణ శాఖ ఇప్పటివరకు ఇచ్చిన ఆమోదాల సంఖ్య, సంతకాలు చేసిన మూలధన ఒప్పందాల సంఖ్య ఈ ఆర్థిక సంవత్సరంలోనే చాలా ఎక్కువగా ఉంది.

# పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్- గ్లోబల్ సౌత్‌లో ఇంధనం, ఎరువులు, ఆహార భద్రతపై జైశంకర్ ఆందోళన

పశ్చిమాసియా సంక్షోభంపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ ఘర్షణల వల్ల గ్లోబల్ సౌత్‌లో తలెత్తుతున్న ఇంధనం, ఎరువులు, ఆహార భద్రత వంటి అనిశ్చితులపై ఆందోళన వ్యక్తం చేశారు. మరింత పటిష్టమైన వాణిజ్య మార్గాలు, సరఫరా గొలుసుల కోసం పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో (ఖచీూజ) సంస్కరణలు, శాంతి పరిరక్షక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మానవతా సహాయ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం వంటి వాటి ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 విదేశాంగ మంత్రుల సమావేశంలో జైశంకర్ ఈ మేరకు మాట్లాడారు. పశ్చిమాసియాలో సంఘర్షణల వల్ల తలెత్తుతున్న అనిశ్చితులు, మరింత పటిష్టమైన సరఫరా గొలుసుల ఆవశ్యకతను బలపరుస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం రెండో సెషన్‌లో ఆహ్వానిత భాగస్వాములతో భారత్ -పశ్చిమాసియా- ఐరోపా ఎకనామిక్ కారిడార్ గురించి అభిప్రాయాలను పంచుకున్నానని వెల్లడించారు. ఈ మేరకు సమావేశం అనంతరం ఎక్స్‌లో జైశంకర్ పోస్టు పెట్టారు. "యూరోపియన్ యూనియన్, ఈఎఫ్‌టీఏ సభ్య దేశాలు, యూకేతో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భారత్ -పశ్చిమాసియా-



ఐరోపా ఎకనామిక్ కారిడార్ ప్రయోజనాన్ని పెంచాయి. ఈ ముఖ్యమైన కనెక్టివిటీ కార్యక్రమాన్ని సాకారం చేయడానికి లభిస్తున్న విస్తృత మద్దతు, ఉత్సాహాన్ని అభినందిస్తున్నాను. ప్రపంచ పాలనా సంస్కరణలపై జీ7 విదేశాంగ మంత్రుల సమావేశంలో మాట్లాడాను. యూఎన్ఎస్‌సీ సంస్కరణల ఆవశ్యకత, శాంతి పరిరక్షక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మానవతా సహాయ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం వంటి అంశాలను ప్రస్తావించాను. ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌లో ఇంధన సవాళ్లు, ఎరువుల సరఫరా, ఆహార భద్రతపై ఉన్న ఆందోళనలను ప్రస్తావించాను." అని జైశంకర్ పేర్కొన్నారు.

మరోవైపు జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం గురించి పలు విషయాలను మీడియాకు వెల్లడించారు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్. జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా ఫ్రాన్స్, కెనడా, దక్షిణ కొరియా, జపాన్, బ్రెజిల్, యూకే, జర్మనీ, ఉక్రెయిన్ దేశాల విదేశాంగ మంత్రులతో జైశంకర్ సమావేశమయ్యారని తెలిపారు. ప్రపంచ భాగస్వాములతో చర్చలు జరిపారని వెల్లడించారు. "ఈ చర్చలలో ద్వైపాక్షిక సంబంధాలతో పాటు పశ్చిమాసియా పరిణామాలపై కూడా దృష్టి సారించారు. మొదటి సెషన్‌లో జైశంకర్ ప్రపంచ పాలన సంస్కరణల గురించి మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణల ఆవశ్యకతను, శాంతి పరిరక్షక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడాన్ని, మానవతా సహాయ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం గురించి జైశంకర్ ప్రస్తావించారు. ఇంధనం, ఎరువులు, ఆహార భద్రతపై గ్లోబల్ సౌత్ వ్యక్తం చేసిన ఆందోళనలను కూడా ప్రస్తావించారు. రెండో సెషన్‌లో పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల తలెత్తుతున్న అనిశ్చితులపై మాట్లాడారు. మరింత పటిష్టమైన వాణిజ్య మార్గాలు, సరఫరా గొలుసుల కోసం సభ్య దేశాలకు పిలుపునిచ్చారు." అని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కాగా, మార్చి 26-27 తేదీల్లో ఫ్రాన్స్‌లో జీ7 విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది.

## లాక్‌డౌన్ విధించం..



పశ్చిమాసియాలో యుద్ధంతో ఏర్పడిన పరిణామాల దృష్ట్యా దేశంలో లాక్‌డౌన్ విధించబోతున్నారనే వార్తలను ప్రధాని నరేంద్ర మోడీ ఖండించారు. లాక్‌డౌన్ విధించాలనే ఆలోచనే తమకు లేదని ప్రధాని స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్రాల ముఖ్యమంత్రులతో, లెఫ్టినెంట్ గవర్నర్లతో అత్యున్నత స్థాయి వర్చువల్ సమావేశం నిర్వహించిన మోడీ ఎల్పీజీ, పెట్రోల్, ఎరువుల కొరతపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వ్యాపార స్థిరత్వం, ఇంధన భద్రతపై ఎల్జీ, సీఎంలకు కీలక సూచనలు చేసిన ప్రధాని టీమిండియాగా పనిచేసి ఈ గడ్డు కాలాన్ని అధిగమిద్దామని పిలుపునిచ్చారు. నాలుగు వారాలుగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత దేశంలో నెలకొన్న పరిస్థితులపై తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. కరోనా కాలంలో మాదిరిగానే ఈ కఠినమైన పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమిండియాగా పనిచేస్తూ అధిగమిద్దామని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు. గ్యాస్, పెట్రోల్, ఎరువుల సరఫరాపై ఆరా తీసిన ప్రధాని పరస్పర సహకారం, సత్వర స్పందనతో వ్యవహరించాలని కోరారు. మార్చి ఆరంభం నుంచి యుద్ధం పర్యావసానాలను మంత్రుల బృందం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని చెప్పిన ప్రధాని ఈ సమయంలో ఆర్థిక, వాణిజ్య స్థిరత్వం.. ఇంధన భద్రతకు ప్రాధాన్యమివ్వాలని కీలక సూచనలు చేశారు. అంతర్జాతీయంగా కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ పౌరుల ప్రయోజనాలను కాపాడడం, పరిశ్రమలు, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడం చాలా ముఖ్యమని సీఎంలకు ప్రధాని స్పష్టం చేశారు.

తీర ప్రాంతాల వద్ద

వ్యవసాయ రంగం విషయంలో ముందస్తు ప్రణాళికల అవసరం ఉందని చెప్పిన మోడీ ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరత ఏర్పడకుండా చూడాలని తెలిపారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మోడీ సూచించారు. తీర ప్రాంతాలు, సరిహద్దు ప్రాంతాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని ప్రధాని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా సోషల్ మీడియాలో ప్రచారమయ్యే వందతులపై అప్రమత్తంగా ఉండాలని మోడీ తెలిపారు. ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు, నకిలీ ఏజెంట్ల మీద నిఘా పెట్టాలని సీఎంలకు మోదీ సూచించారు. రెండుగంటలకు పైగా జరిగిన ఈ వర్చువల్ సమావేశంలో హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ఎన్నికలు లేని రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.

## షియా ముస్లింలపై అసిమ్ మునీర్ దురుసు వ్యాఖ్యలు-

**'మైనారిటీలపై దాడి'గా అభివర్ణించిన భారత్**



షియా ముస్లింలను ఉద్దేశించి 'ఇరాన్‌కు వెళ్లిపోండి' అని పాకిస్థాన్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ వ్యాఖ్యానించినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో భారత్ స్పందించింది. ఈ వ్యాఖ్యలు ఇస్లామాబాద్ మైనారిటీలపై వ్యవస్థాగత వేధింపుల కొనసాగింపని మండిపడింది. పాక్ ప్రభుత్వ ప్రాయోజిత వివక్ష నిరంతర ధోరణిని ఇది ఎత్తి చూపుతోందని విమర్శించింది. ఈ మేరకు దాయాది దేశంపై మీడియా బ్రీఫింగ్‌లో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు. "షియాలనుద్దేశించి పాక్ అర్మీ చీఫ్ అసిమ్ మునీర్ చేసిన ఇటువంటి వ్యాఖ్యలు ఒక విస్తృత సంక్షోభానికి సూచిక. మునీర్ వ్యాఖ్యలపై వచ్చిన నివేదికలను మేము చూశాము. ఇటువంటి వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవి కావు. షియాలు సహా మైనారిటీలపై పాకిస్థాన్ చేస్తున్న వ్యవస్థాగత వేధింపులలో ఇవి భాగం. గత కొన్ని దశాబ్దాలుగా పాకిస్థాన్‌లో మైనారిటీ జనాభా తగ్గుతోంది. పాకిస్థాన్ ప్రభుత్వం చేతిలో మైనారిటీలు వేధింపులు, అణచివేతకు గురవుతున్నారు" అని రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

**షియాలపై మునీర్ ఘాటు వ్యాఖ్యలు**

మత నాయకులతో జరిగిన ఓ సమావేశంలో పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ రెచ్చిపోయారు. ఆ సమావేశంలో ఇరాన్‌ను అంతగా ప్రేమించేవారు పాకిస్థాన్‌ను విడిచి వెళ్లిపోవాలని వ్యాఖ్యానించారు. దీంతో మునీర్ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగింది. తాజాగా మునీర్ ఘాటు వ్యాఖ్యలపై భారత్ మండిపడింది.

**హర్మూజ్‌ను దాటిన 4 భారత్ నౌకలు**

అలాగే పశ్చిమాసియాలో నెలకున్న సంక్షోభం, భారత్‌కు ఇంధన సరఫరాపై కూడా రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత జెండా ఉన్న నాలుగు ఎల్‌పీజీ ట్యాంకర్లు హర్మూజ్ జలసంధిని విజయవంతంగా దాటాయని స్పష్టం చేశారు. ఇంధన భద్రతకు హామీ ఇచ్చేందుకు ఇరాన్‌తో సహా ప్రాంతీయ భాగస్వాములతో భారత్ నిరంతర సంప్రదింపులు జరుపుతోందని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల నుంచి భారత పౌరులను తరలించాల్సిన అవసరం ప్రస్తుతం లేదన్నారు. భారత్, వివిధ ప్రాంతీయ గమ్యస్థానాల మధ్య వందలాది వాణిజ్య విమానాలు యథావిధిగా నడుస్తున్నాయని వెల్లడించారు.

**'ఇంకా నిరాకరణ ధోరణిలోనే పాక్ ఉంది'**

1971లో ఆపరేషన్ సెర్చ్‌లైట్ సమయంలో జరిగిన అకృత్యాల విషయంలో పాకిస్థాన్ ఇప్పటికీ నిరాకరణ ధోరణిలోనే ఉందని భారత్ విమర్శించింది. లక్షలాది మంది అమాయక బంగ్లాదేశీ ప్రజలను ప్లాన్ ప్రకారం, లక్ష్యంగా చేసుకుని చంపడం, మహిళలపై విచ్చలవిడిగా లైంగిక హింస జరగడం వంటి అంశాలను ఈ క్రమంలో హైలైట్ చేసింది. ఈ హింస కారణంగానే లక్షలాది మంది పారిపోయి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చిందని తెలిపింది. కాగా, తూర్పు పాకిస్థాన్‌లో బెంగాలీలను అణచివేసేందుకు పాక్ సైన్యం ఆపరేషన్ సెర్చ్‌లైట్‌ను మొదలుపెట్టింది. ఆ సమయంలో లక్షలాది మంది మహిళలను నిర్బంధించి, దారుణంగా హింసించింది. ఈ పరిణామాలన్నీ 1971లో తూర్పు పాకిస్థాన్‌లో స్వాతంత్ర్య పోరుకు కారణం అయ్యాయి. భారత్-పాక్ మధ్య యుద్ధానికి దారితీశాయి. భారత సైన్యం పాక్‌ను ఓడించడంతో పాక్ నుంచి బంగ్లాదేశ్‌కు విముక్తి లభించింది. బంగ్లాదేశ్ దేశంగా ఏర్పడింది. ఆ విజయానికి గుర్తుగా భారత్ ఏటా డిసెంబర్ 16న విజయ్ దివస్‌ను జరుపుకుంటోంది.

**పాక్ మధ్యవర్తిత్వం**

కాగా, పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ ముదురుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా విరుచుకుపడుతున్నాయి. ఇరాన్ కూడా తగ్గేదేలేదన్నట్లు దాడులకు దిగుతోంది. అక్కడి యుద్ధం వల్ల ప్రపంచంలోని పలు దేశాల ఇంధనం, గ్యాస్ కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలో ఇరాన్, అమెరికా మధ్య యుద్ధాన్ని ఆపేందుకు మధ్యవర్తిగా పాకిస్థాన్ రంగంలోకి దిగింది. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనలను టెహ్రాన్‌కు, ఇరాన్ పాలకుల డిమాండ్లను ట్రంప్‌నకు చేర్చే కీలక బాధ్యతలను పాక్ తీసుకుంది. మరి పాక్ మధ్యవర్తిత్వం పశ్చిమాసియాలో యుద్ధాన్ని ఆపడానికి ఎంత మేర పనికొస్తుందో చూడాలి.

# నగరంలో రూ.26 కోట్ల భారీ స్కామ్

-మొదటిపేజీ తరువాయి

గుజరాత్‌కు చెందిన రిషభ్ జశ్వంత్‌రాయ్ గాంధీ, ఉప్పల్‌కు చెందిన భమిడిపాటి అభిషేక్ (27), గోవాకు చెందిన వెబ్ డిజైనర్ మన్మీత్ శర్మ (40), కేరళలోని ఎర్నాకుళం ప్రాంతవాసి, ప్రస్తుతం నల్గొండలో ఉంటున్న అగస్టీన్ విలియమ్స్ (38) కలిసి డబ్బు కొట్టేసేందుకు ప్లాన్ చేశారు. నకిలీ గేమింగ్ వెబ్‌సైట్ పేరుతో మోసం : ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్ల ద్వారా డబ్బు కాజేసేందుకు వైవన్ గేమ్ పేరుతో ఉన్న నకిలీ గేమింగ్ వెబ్‌సైట్‌ను సృష్టించారు. ఎవరైనా ఈ వెబ్‌సైట్‌ను నిజమని నమ్మి డబ్బు చెల్లించి గేమ్స్ ఆడితే భారీగా లాభాలు వచ్చినట్లు వర్చువల్‌గా చూపించేవారు. కానీ వాటిని విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నిస్తే నిరాకరించేవారు. వీరికి ఢిల్లీకి చెందిన ఆండీ అలియాస్ సమీర్ సహకరించేవాడు. ఇలా ఫేక్ కంపెనీల పేరుతో కేవైసీ సృష్టించి బ్యాంకు అకౌంట్స్ తెరిచేవాడు. ఆ ఖాతాల వివరాలను మాత్రం గోవాలో ఉండే మన్మీత్‌శర్మ, ఉప్పల్‌కు చెందిన భమిడిపాటి అభిషేక్ గుజరాత్‌లోని సూర్యోదయ బ్యాంకు అధికారులకు పంపి పేమెంట్ గేట్‌వే సేవలు పొందేవారు.



**గేట్‌వేల ద్వారా వివిధ ఖాతాల్లోకి జమ**

ఒకవేళ బాధితులు గేమ్స్ ఆడి పోగొట్టుకున్న డబ్బు మొత్తం ఈ పేమెంట్ గేట్‌వేల ద్వారానే వివిధ అకౌంట్లో జమయ్యేవి. వచ్చిన డబ్బుతో వెంకటరామన్, మన్మీత్ చెరో 5 శాతం తీసుకునేవారు. మిగతా వారు అభిషేక్, అగస్టీన్‌కు కొద్ది మొత్తంలో డబ్బు ఇచ్చి మిగిలింది ఆండీ, రిషబ్ ఖాతాకు బదిలీ చేసేవారు. ఈ తరహాలోనే ఇప్పటివరకు నిందితులు రూ.26.07 కోట్ల లావాదేవీలు నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది.

**ఎలా దొరికారంటే**

హైదరాబాద్‌కి చెందిన ఓ యువతి ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ ప్రకటన చూసి రూ.30 లక్షలు పోగొట్టుకున్నారు. సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా ఇన్‌స్పెక్టర్ శివచంద్ర బృందం దర్యాప్తు చేపట్టింది. వైవన్ గేమ్ వేదికలో డబ్బు పోగొట్టుకున్నట్లు పోలీసులు గుర్తించి సాంకేతిక ఆధారాలతో వెంకటరామన్, అభిషేక్, అగస్టీన్, మన్మీత్‌శర్మలను అదుపులోకి తీసుకున్నారు.

**నకిలీ ఫోన్ యాప్‌లతో జాగ్రత్త :**

ఏ ఆట ఆడాలన్నా గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ లేదా అధికారిక వెబ్?సైట్ల నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోండి. తెలియని వెబ్?సైట్లు లేదా థర్డ్-పార్టీ లింక్‌ల నుంచి డౌన్‌లోడ్ చేయడం మంచిది కాదు.

ఇన్‌గేమ్ చాట్‌లతో, తెలియని ఆటగాళ్లతో మీ వ్యక్తిగత వివరాలు లేదా పాస్?వర్డ్?లను ఎప్పుడు షేర్? చేసుకోవద్దు. ఉచిత కాయిన్స్? లేదా అత్యధిక తగ్గింపు పేరుతో ఆఫర్లతో వచ్చే ఈ-మెయిల్?లు, మెసేజ్?లపై జాగ్రత్తగా ఉండండి. అలా తరచుగా వచ్చేవి మీ సమాచారాన్ని దొంగిలించడానికి పంపే ఫిషింగ్ లింకులు కావచ్చు.

గేమ్?లో వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు అధికారిక స్టోర్?లను మాత్రమే నమ్మండి. ఇతర ఆటగాళ్లు ఇచ్చే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండండి.

అలాగే మీ మొబైల్? లేదా కంప్యూటర్? ఆపరేటింగ్? సిస్టమ్?, గేమింగ్? యాప్?లను ఎప్పటికప్పుడు అప్?డేట్? చేయండి. దాని వల్ల మీ ఫోన్? భద్రతా లోపాలను నివారిస్తుంది.

ఏదైనా కొత్త గేమ్? లేదా మోడ్? డౌన్?లోడ్? చేసే ముందు, ఇతర ఆటగాళ్ల రివ్యూ చదివినా తర్వాత అది నమ్మదగినదో కాదో ఓసారి సరిచూసుకోండి.

# కవిత కొత్త పార్టీ ఏర్పాటుకు ముహూర్తం ఫిక్స్

కొత్త పార్టీ ఏర్పాటు ఆలోచనలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత క్లారిటీ ఇచ్చారు. అందరూ ఊహించిన విధంగానే కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నిజామాబాద్?లో మీడియా సమావేశంలో కొత్త పార్టీ వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు మేడ్చల్? మునీరాబాద్?లోని అధ్వయ కన్వెన్షన్?లో నూతన రాజకీయ పార్టీ స్థాపన ఉంటుందని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లు అయినా, ప్రధాన ఆశయాలు నెరవేరలేదని, అందరి కోసం పనిచేసేలా కొత్త పార్టీ అవసరం ఏర్పడిందని, అందుకోసమే పార్టీ ఏర్పాటుకు సిద్ధమైనట్లు ప్రకటించారు. తెలంగాణ జాగృతి ద్వారా అనేక పోరాటాలు చేశామని, వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజల కష్టాలు తీర్చేందుకు కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు కవిత తెలిపారు.



రాజకీయపార్టీ రావాలని బలంగా విశ్వసిస్తున్నాం

తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రావాలని బలంగా విశ్వసిస్తున్నామని కవిత పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాలు మార్చాల్సిన బాధ్యత యువకులపై ఉందని అన్నారు. ఆడబిడ్డల బతుకుల్లో మార్పు తీసుకురావాలన్నారు. బలహీన వర్గాలు బిడ్డలు పార్టీ ఏర్పాటు కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. జాగృతి సంస్థ ద్వారా రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల కోసం ఉద్యమించామన్నారు.

కొత్త పార్టీ పేరు ప్రకటనకు సంబంధించి బారీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కవిత ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ పార్టీ ప్రభావం తెలంగాణ రాజకీయాలపై ఎంత ఉంటుందనేది అధికశాతం మందికి వచ్చే ప్రశ్న. తన కొత్త పార్టీ అజెండాపై కసరత్తు జరుగుతోందని, మంచి ముహూర్తం చూసుకుని కొత్త పార్టీ ప్రకటిస్తానని ఆమె కొద్ది రోజుల క్రితం వెల్లడించిన విషయం తెలిసిందే. పార్టీ ప్రారంభించినప్పుడే అజెండాతో పాటు, లక్ష్యాలను ప్రకటిస్తానని, డాడీ, మోడీ, చిన్న మోడీపై తన పోరాటం ఉంటుందని ప్రకటించారు. సామాజిక తెలంగాణ ధ్యేయంతో సర్వోదయ తెలంగాణ దిశగా ముందుకెళ్తామని, గాంధీజీ సర్వోదయ సిద్ధాంతాన్ని లోతుగా అధ్యయనం చేస్తున్నామని కవిత గతంలో తెలిపారు. “యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ పురుషులు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పెట్టే పార్టీ ఎలా ఉంటుందో మీరే చూస్తారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు పార్టీ ప్రారంభ కార్యక్రమానికి తరలిరావాలి. రాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్లయినా ప్రధాన ఆశయాలు నెరవేరలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు వంటి ఆశయాలు నెరవేరలేదు. ప్రజల అందరి కోసం పనిచేసేలా నూతన పార్టీ ఉండాలి. ఏప్రిల్ 25న ఉదయం 10 గం.కు కు మేడ్చల్? మునీరాబాద్?లోని అధ్వయ కన్వెన్షన్?లో నూతన రాజకీయ పార్టీ స్థాపన కార్యక్రమం ఉంటుంది. శ్రీరామనవమి శుభ దినం అందువల్ల ఇవాళ ప్రకటన చేస్తున్నా”- కవిత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

**కొత్త రాజకీయ పార్టీ అంశంపై త్వరగా నిర్ణయం తీసుకోండి**

ప్రజాప్రాతినిధ్యచట్టం-1951లోని సెక్షన్?29ఎ ప్రకారం రాజకీయ పార్టీ నమోదుకు సంబంధించి తాను చేసుకున్న దరఖాస్తును ఈసీ(కేంద్ర ఎన్నికల సంఘం) వేగంగా పరిశీలించి నిర్ణయించి తగు ఆదేశాలను జారీ చేయాలని కోరుతూ కొద్ది రోజుల క్రితం కవిత దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే పార్టీ రిజిస్ట్రేషన్? చేసేందుకు దరఖాస్తులో చాలా లోపాలు ఉన్నాయంటూ కవితకు ఫిబ్రవరి 23నే సమాచారం పంపినట్లు ఈసీ తరఫు న్యాయవాది ఫిబ్రవరి 27వ తేదీన దిల్లీ హైకోర్టులో పేర్కొన్నారు.

కవిత కొత్తపార్టీ అంశానికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకోవాలని కొద్ది రోజుల క్రితం ఈసీకి దిల్లీ హైకోర్టు సూచించింది. కవిత దరఖాస్తులో లోపాలున్నట్లుగా గతంలో న్యాయస్థానానికి చెప్పగా, ఆ లోపాలన్నింటిని సరిచేసినట్లుగా కవిత తరఫు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. సాంకేతిక తప్పులను సరిచేసి ఎన్నికల సంఘానికి మళ్లీ పంపించామని హైకోర్టుకు తెలిపారు. దీంతో కవిత కొత్తపార్టీ దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామని ఈసీ చెప్పడంతో దిల్లీ హైకోర్టు విచారణను ముగించింది.

# రాజధానిగా రాజముద్ర..

**అమరావతి :** వేల కోట్లతో నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం. మిషన్ మోడ్‌లో పనులు. పెద్ద పెద్ద టవర్లు. ఇంటర్నేషనల్ లెవల్ స్టాండర్డ్స్‌తో నిర్మాణాలు. ఇలా ఏడాదిన్నరగా అమరావతి అన్‌స్టాపబుల్ అన్నట్లుగా దూసుకెళ్తోంది. గతానికి మించి కొత్త కలతో కళకళలాడటమే కాదు..సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. కానీ ఒక్కటే బాకీ ఉంది. అదే రాజధాని రాజముద్ర. రాజముద్ర పడితే ఇక నో ప్రాబ్లమ్. ఇటు రైతులు..అటు సీఎం చంద్రబాబు అందరి మదిలో ఉన్నమాట ఇది. ఇందుకోసం కూటమి సర్కార్ చేసిన ప్రయత్నాలన్నీ ఫైనల్ స్టేజ్‌కు చేరి..అమరావతికి హోదా దక్కేందుకు రూట్ క్లియర్ అవుతోంది.కూటమి సర్కార్ ప్రెజర్..కేంద్ర ప్రభుత్వ చర్యలు అన్నట్లుగా డెవలప్‌మెంట్ నడిచింది. కానీ సడెన్‌గా ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం అంటూ నోటిఫికేషన్ రిలీజ్ అయింది. ఈ నెల 28న ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశమై..ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని గుర్తించాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేయనుంది. ఆ తీర్మానానికి గవర్నర్ ఆమోదం తెలిపిన వెంటనే నోటిఫికేషన్ జారీ కానుంది. దాన్ని కేంద్రానికి పంపించనుంది ఏపీ సర్కార్. ప్రస్తుత పార్లమెంట్ సెషన్‌లోనే విభజన చట్ట సవరణ బిల్లు పెట్టి..అమరావతిని ఏపీ రాజధానిగా బిల్ పాస్ చేయనున్నారు.అయితే రాజధానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపితే చాలు అంటున్నారు. కానీ ఫ్యూచర్‌లో సమస్యలు రాకుండా ఉండాలంటే అసెంబ్లీలో తీర్మానం చేయడమే బెటర్ అని భావిస్తున్నారట. పీఎంవో నుంచి అందిన సూచనల ప్రకారమే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి తీర్మానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారట. అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ రాష్ట్ర విభజన చట్టంలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం ఇప్పటికే సానుకూలంగా స్పందించింది. కేంద్రం డౌట్స్ అన్నింటిని క్లారిఫై చేసిన ఏపీ ప్రభుత్వం పూర్తి సమాచారాన్ని అందజేసింది. ఈ క్రమంలోనే ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాష్ట్ర విభజన చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం..ఏపీ అసెంబ్లీ నుంచి ప్రత్యేక తీర్మానం కోరినట్లు తెలుస్తోంది.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే కొత్త రాజధానిని ఎంచుకోవాలి. 2014 జూన్ 2ను అపాయింటెడ్ డేగా నిర్ణయిస్తూ, రెండు రాష్ట్రాలకు పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే నిర్దేశిత పదేళ్ల కాలం పూర్తయింది. ఈలోపే ఏపీ ప్రభుత్వం కొత్త రాజధాని ఏర్పాటు చేసుకుంది. అయితే దానికి చట్టబద్ధత లేదని అపోహలున్నాయి. 2015 ఏప్రిల్ 23నే అప్పటి



ప్రభుత్వం రాజధాని అమరావతి అంటూ జీవో 97ను జారీ చేసింది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరిట హైడ్రామా నడిచింది. 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చాక..మళ్లీ రాజధాని పనులు స్పీడ్ అయ్యాయి.ఈ క్రమంలోనే రాజధాని రైతుల నుంచి ప్రధాన డిమాండ్ ఒకటి వినిపిస్తూ వస్తోంది. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే..ఫ్యూచర్‌కు ధోకా ఉండదని వాళ్లు సీఎం చంద్రబా బును రిక్వెస్ట్ చేశారు. భవిష్యత్‌లో ఎవరు అధికారంలో ఉన్నా..రాజధానిని మార్చడానికి వీల్లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అయితే అమరావతిని రాజధానిగా గుర్తించే చట్టసవరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదింపజేయాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది.మొన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలోనే ఏపీ రాజధాని బిల్లును ఆమోదిస్తారని ప్రచారం జరిగింది. కానీ అసెంబ్లీ తీర్మానం లేకుండా బిల్లును ఆమోదించలేమని కేంద్ర న్యాయశాఖ చెప్పడంతో..లాస్ట్ మినిట్‌లో పక్కన పెట్టినట్లుగా టాక్ నడుస్తోంది. 28న అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపిన తర్వాత..ఏప్రిల్ 1న కేంద్ర క్యాబినెట్ భేటీలో బిల్లును ఆమోదించి అదే రోజు పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఆ తర్వాత రాష్ట్రపతి రాజముద్రతో గెజిట్ రిలీజ్ చేస్తారని అంటున్నారు.

## భానుడు భగభగ

-మొదటిపేజీ తరువాయి

డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. ప్రధానంగా ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఆదిలాబాద్?, కుమురం భీం ఆసిఫాబాద్?, మంచిర్యాల జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, దీంతో ఆయా ప్రాంతాలకు అధికారులు ఆరెంజ్? అలర్ట్? హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్? ప్రకటించారు. ఈ ప్రాంతాల్లో 36 నుంచి 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది.

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనూ**

శనివారం నుంచి ఉత్తర తెలంగాణతో పాటు దక్షిణ తెలంగాణలోనూ క్రమంగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్? నగర్ జిల్లాలో ఎండలు దంచికొట్టే వీలుందని హెచ్చరించారు. దీంతో వికారాబాద్?, నారాయణపేట, మహబూబ్?నగర్?, జోగులాంబ గద్వాల, నాగర్? కర్నూల్?, వనపర్తి, సంగారెడ్డి జిల్లాల్లో కూడా 41 నుంచి 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావొచ్చని, ఈ ప్రాంతాలకు వాతావరణ శాఖ ఆరెంజ్? అలర్ట్ జారీ చేసింది. మిగిలిన ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్? ప్రకటించింది. “రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పగటి పూట ఉక్కపోత వాతావరణం నెలకొనవచ్చు. ఫలితంగా సాయంత్రం వేళ క్యుములోనింబస్ అనే మేఘాలు ఏర్పడి తేలికపాటి జల్లులు కూడా కురుస్తాయని అంచనా వేస్తున్నాం. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల మేర ఈదురు గాలులు కూడా వీచే అవకాశముంది” - ధర్మరాజు, హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి

**అప్రమత్తంగా ఉండాలి**

ఈ నెల 28 నుంచి రాష్ట్రంలో క్రమంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని దీంతో ఉక్కపోతతో అసౌకర్యమైన వాతావరణం ఏర్పడుతుందని ఐఎమ్?డీ అధికారులు తెలియజేస్తున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలతో భూ ఉపరితలం వేడెక్కడంతో గాలి తేలికపడి సుడిగాలులు వీయడం, దట్టమైన మేఘాలు ఏర్పడి ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు పడే అవకాశముందని చెబుతున్నారు. పిడుగు అనేది మేఘాలు ఒకదానిని ఒకటి ఢీ కొన్నప్పుడు పుట్టే అధిక విద్యుత్?శక్తి అని, ఎత్తైన చెట్లు, విద్యుత్ స్తంభాలు పిడుగును ఆకర్షించే అవకాశముందని వివరించారు. అందుకే ఈ సమయంలో ప్రజలు ఎత్తైన ప్రదేశాల్లో, చెట్ల కింద, కరెంట్? పోల్స్ దగ్గర ఉంటే పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. ఈ సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## సవాళ్ల సమయంలోనే నాయకత్వ పటిమ బయటపడుతుంది

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.

## డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణం

-మొదటిపేజీ తరువాయి

కారణంగా గుర్తించారు. అదేవిధంగా, బస్సులో వేగంగా మండే స్వభావం కలిగిన పదార్థాలు ఉండటం కూడా మంటల వ్యాప్తికి దోహదపడింది. కార్మికులు, ప్రయాణికులు ఎక్కడ ఎక్కించుకున్నారన్నదీ బస్సు ప్రయాణించిన రూట్? చూసి స్పష్టంగా తెలుసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. దీనితో, కాంట్రాక్ట్ క్యారియర్‌గా అనుమతి తీసుకున్న బస్సును నిబంధనలకు విరుద్ధంగా స్టేజి క్యారియర్‌గా ఉపయోగించడం కూడా గుర్తించారు.

**భవిష్యత్తులో ఇలా జరగకుండా జాగ్రత్తలు**

బస్సు డ్రైవర్ పోలీసు విచారణలో స్టీరింగ్ స్ట్రక్? కావడంతో వాహనాన్ని నియంత్రించలేకపోయానని తెలిపాడు. అయితే, డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ ఘోర సంఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోవడం, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ ప్రమాదం రోడ్డు భద్రతా నిబంధనల పట్ల డ్రైవర్‌లు, ప్రయాణ సంస్థలు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టంచేసింది. మార్కాపురం జిల్లా రాయవరం వద్ద గురువారం తెల్లవారుజామున ఒక ప్రైవేట్ బస్సు లారీని ఢీకొని దగ్ధం అయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో తొలుత 13 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందడంతో 14 మంది అయ్యారు. గాయపడిన వారికి చికిత్సను అందిస్తున్నారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో వారిని గుర్తించేందుకు ఫోరెన్సిక్? నిపుణులు డీఎన్?ఏ టెస్ట్? చేసి బాధిత కుటుంబాలకు అప్పగించనున్నారు.

## బైకర్ తాప్సీకి పవన్ కల్యాణ్ అభినందనలు

ప్రజల ఆరోగ్యం కాంక్షిస్తూ, ఊబకాయం సమస్య తగ్గించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు ‘ఒబేసిటీ ముక్త్ భారత్ - మిషన్ హెల్తీ భారత్ పేరిట’ బైక్ యాత్ర చేస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌కు చెందిన తాప్సీ ఉపాధ్యాయను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. బైకర్ తాప్సీ మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తాను ఈ బైక్ యాత్ర గతేడాది మార్చి 9న మేరఠ్ నుంచి ప్రారంభించానని ఇప్పటి వరకు 16 రాష్ట్రాల్లో 17,400 కిలోమీటర్లు ప్రయాణం చేసినట్లు తెలిపారు. తాప్సీ ఉపాధ్యాయను సత్కరించిన పవన్, యువతకు స్ఫూర్తిగా నిలవాలని, యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం బైకర్ తాప్సీ సచివాలయంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. యువత, ప్రజల్లో చైతన్యం పెంచేందుకు యాత్ర నిర్వహిస్తున్న బైకర్ తాప్సీని మంత్రి అభినందించి సత్కరించారు. 2025 మార్చి 09న ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌లో తాప్సీ ఉపాధ్యాయ(24) తన బుల్లెట్ బైక్‌పై యాత్ర ఆరంభించింది. తాను ఏదో సరదాగా దేశాన్ని చుట్టొద్దామని ఈ యాత్ర చేపట్టలేదు. ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు సమస్యలపై యువతరాన్ని చైతన్యపరచాలనే లక్ష్యంతో ప్రారంభించింది. ‘మిషన్ హెల్దీ భారత్- ఒబెసిటీ ముక్త్‌భారత్’ పేరుతో ఇప్పటికి 16 రాష్ట్రాల మీదుగా 17,500 కిలోమీటర్ల యాత్ర పూర్తిచేసింది. తాప్సీ ఇంజినీరింగ్ చేశాక ప్రధాని మోదీ స్ఫూర్తితో ఆరోగ్య భారతావని లక్ష్యంగా తన బుల్లెట్‌పై సొంతూరి నుంచే యాత్ర ఆరంభించారు. 28 రాష్ట్రాల మీదుగా 50,000 కిలోమీటర్లు బుల్లెట్‌పై ప్రయాణిస్తూ యువతలో ఆరోగ్యకర అలవాట్లపై అవగాహన కల్పించాలనేది లక్ష్యగా పెట్టుకున్నారు. 16 రాష్ట్రాల్లోని 500 విద్యాసంస్థల్లో ఈ ఏడాది కాలంలో అవగాహన కల్పించారు. వీటిలో ఐఐటీ, ఎన్‌ఐటీ, ట్రిపుల్ ఐటీ, సెంట్రల్ యూనివర్శిటీలు, ఇంజినీరింగ్ కాలేజీలు, పాఠశాలలు ఉన్నాయి. 1,000 విద్యాసంస్థలకు వెళ్లాలనేది తన లక్ష్యం. ఓఎంజీ యోధ సేన పేరుతో వాలంటీర్లను సైతం పెద్దఎత్తున తన లక్ష్యంలో భాగస్వాములుగా మారుస్తూ తాప్సి వెళ్తున్నారు.

ఒక్కో రాష్ట్రంలో అడుగిడుతూ: తాప్సి ఉపాధ్యాయ ఉత్తర్ ప్రదేశ్‌లో ఈ బైక్ యాత్ర ప్రారంభించి బిహార్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, అసోం, నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, మిజోరం, మణిపుర్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ మీదుగా ఏపీలో అడుగుపెట్టారు. ఇక్కడి నుంచి తమిళనాడు మీదుగా మిగతా రాష్ట్రాల్లో పర్యటించి దిల్లీలో ముగిస్తారు. బైక్‌పై చేస్తున్న యాత్ర కావడంతో ఆహారం, ప్రయాణం, వాహనం, ఆరోగ్యం విషయంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని అయినా వాటన్నింటినీ అధిగమించి ముందుకు వెళుతున్నట్లు తాప్సీ తెలిపారు.

5 అంశాలపై అవగాహన: మన చేతులారా కొనితెచ్చుకుంటున్న ఊబకాయం, రక్తపోటు, మధుమేహం బారిన పడకుండా ఉండాలంటే శారీరక శ్రమ, మెడిటేషన్, జంక్ ఫ్రీ లైఫ్‌స్టైల్, సోషలైజింగ్, షేరింగ్ ఈ 5 అంశాలపై దృష్టిపెట్టాలని తాప్సి ప్రచారం చేస్తున్నారు. 2047 నాటికి దేశంలో ఆరోగ్య యువతను తయారు చేయడమే తన యాత్ర లక్ష్యమని వెల్లడించారు.

# సంపాదకీయం

## పునర్విభజనతో మారనున్న దేశ ముఖచిత్రం

భారత రాజకీయ యవనికపై త్వరలో సంభవించబోయే అత్యంత కీలకమైన, చారిత్రాత్మకమైన పరిణామం నియోజకవర్గాల పునర్విభజన. ఇది కేవలం భౌగోళిక సరిహద్దుల మార్పు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును, అధికార సమతుల్యతను, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యాన్ని సమూలంగా ప్రభావితం చేసే ఒక బృహత్తర ప్రక్రియ. జనసంఖ్యలో వస్తున్న మార్పులు, ప్రాంతీయంగా నెలకొన్న అసమానతలు, మారుతున్న సామాజిక ముఖచిత్రం నేపథ్యంలో రాజ్యాంగబద్ధంగా నిర్వహించాల్సిన ఈ ప్రక్రియ ఇప్పుడు దేశవ్యాప్తంగా పెను చర్చకు దారితీసింది. ముఖ్యంగా 2029 సాధారణ ఎన్నికల నాటికి నూతన నియోజకవర్గాల ఏర్పాటును పూర్తి చేయాలన్న కేంద్ర ప్రభుత్వ సంకల్పం, లోకసభ స్థానాల సంఖ్యను 543 నుండి ఏకంగా 816కి పెంచే ప్రతిపాదనలు భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతున్నాయి. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాల సంఖ్య గణనీయంగా పెరగనుండటం ఆయా రాష్ట్రాల రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చివేసే అవకాశముంది. భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం, ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జరిగే అధికారిక జనగణన (సెన్సస్) ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. అయితే, గతంలో అమలు చేసిన కుటుంబ నియంత్రణ విధానాల వల్ల జనాభా తగ్గుముఖం పట్టిన రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోకూడదనే ఉద్దేశంతో, 1971 జనగణన ప్రాతిపదికన ఏర్పడిన స్థానాలనే 2001 వరకు, ఆ తర్వాత 84వ రాజ్యాంగ సవరణ ద్వారా 2026 వరకు స్తంభింపజేశారు. ప్రస్తుతం 2026 గడువు సమీపిస్తుండటంతో, తదుపరి జరిగే జనగణన ఆధారంగా ఈ ప్రక్రియను చేపట్టాల్సి ఉంది. సాంకేతికంగా 2031 జనగణన దీనికి ప్రామాణికం కావాల్సి ఉన్నప్పటికీ, పరిపాలనా సౌలభ్యం మరియు రాజకీయ వ్యూహాల నేపథ్యంలో 2029 నాటికే ఈ మార్పులను తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. లోకసభ స్థానాల సంఖ్యను సుమారు 50 శాతం పెంచి 816కి చేర్చడం ద్వారా ప్రతి ఎంపీ ప్రాతినిధ్యం వహించే జనాభా పరిమాణాన్ని తగ్గించి, ప్రజలకు – ప్రతినిధులకు మధ్య దూరాన్ని తగ్గించడం దీని ప్రధాన లక్ష్యం. ఈ భారీ మార్పు కేవలం అంకెల సంఖ్యను పెంచడం మాత్రమే కాదు, ఇది దేశ సమాఖ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా ఉత్తర భారత రాష్ట్రాల్లో జనాభా వృద్ధి రేటు అధికంగా ఉండటం వల్ల, పునర్విభజన అనంతరం ఆ రాష్ట్రాలకు దక్కే లోకసభ సీట్ల సంఖ్య భారీగా పెరుగుతుంది. దీనికి విరుద్ధంగా, దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసి జనాభాను నియంత్రించిన దక్షిణ భారత రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది ఉత్తర–దక్షిణ రాష్ట్రాల మధ్య రాజకీయ వైరుధ్యాలకు, నిధుల కేటాయింపులో అసమానతలకు దారితీస్తుందన్నది రాజ్యాంగ నిపుణుల హెచ్చరిక. ఓటు హక్కు వినియోగించుకునే పౌరుల సంఖ్య ప్రాతిపదికన సీట్లు పెంచడం ప్రజాస్వామ్య సూత్రమే అయినప్పటికీ, బాధ్యతాయుతమైన రాష్ట్రాలు రాజకీయంగా శిక్షకు గురికాకుండా చూడటం కేంద్రం ముందున్న అతిపెద్ద సవాలు. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, పునర్విభజన ప్రక్రియ అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేయనుంది. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 శాసనసభ స్థానాలను 179కి పెంచాలనే ప్రతిపాదన ఉంది. రాష్ట్ర ఏర్పాటు సమయంలోనే జనాభా నిష్పత్తి ప్రకారం సీట్ల పెంపు అవసరమని రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలు భౌగోళికంగా పెద్దవిగా ఉండటం, కొన్ని ప్రాంతాల్లో జనాభా సాంద్రత విపరీతంగా పెరగడం వల్ల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా 60 స్థానాలు పెరగడం వల్ల గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు మెరుగైన ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇది కొత్త నాయకత్వం ఉద్భవించడానికి మార్గం సుగమం చేస్తుంది. అయితే, ఇదే సమయంలో దశాబ్దాలుగా పాతుకుపోయిన పాత రాజకీయ సమీకరణాలు చెల్లాచెదురవుతాయి. సామాజిక వర్గాల వారీగా ఓటు బ్యాంకులు చీలిపోయే అవకాశం ఉండటంతో, రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను మొదటి నుండి సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న 175 శాసనసభ స్థానాలు 263కి పెరిగే అవకాశం ఉండటం ఆ రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అనేక ఆర్థిక, పరిపాలనాపరమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో నియోజకవర్గాల పునర్విభజన ద్వారా అభివృద్ధి ఫలాలను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది. చిన్న నియోజకవర్గాలు ఏర్పడటం వల్ల శాసనసభ్యులు తమ పరిధిలోని ప్రజా సమస్యలపై మరింత దృష్టి సారించే వీలుంటుంది. రాజకీయంగా చూస్తే, సీట్ల సంఖ్య పెరగడం వల్ల టికెట్ల కోసం పార్టీల్లో ఉండే అంతర్గత విభేదాలు కొంతవరకు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, కొత్తగా ఏర్పడే స్థానాల్లో ఏ సామాజిక వర్గం ఆధిపత్యం చెలాయిస్తుందనేది ఉత్కంఠ రేపుతోంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వ్ చేయబడే స్థానాల సంఖ్య కూడా పెరగడం వల్ల సామాజిక న్యాయం మరింత సమర్థవంతంగా అమలయ్యే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను 'డిలిమిటేషన్ కమిషన్' అనే అత్యున్నత స్వతంత్ర సంస్థ నిర్వహిస్తుంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో పనిచేసే ఈ కమిషన్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు, రాష్ట్రాల ఎన్నికల అధికారులు సభ్యులుగా ఉంటారు. జనాభా ప్రాతిపదికన సరిహద్దులను నిర్ణయించేటప్పుడు భౌగోళిక విస్తీర్ణం, పరిపాలనా సౌలభ్యం, కమ్యూనికేషన్ సౌకర్యాలను ప్రామాణికంగా తీసుకుంటారు. ఈ కమిషన్ ఇచ్చే నివేదికకు చట్టబద్ధమైన రక్షణ ఉంటుంది. దీనిని ఏ కోర్టులోనూ సవాలు చేయడానికి వీలుండదు. ఈ నిబంధన రాజకీయ జోక్యాన్ని అడ్డుకోవడానికి ఉద్దేశించినదే అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికార పార్టీలు తమకు అనుకూలమైన ప్రాంతాలను కలుపుకోవడం లేదా వ్యతిరేక ఓటు బ్యాంకు ఉన్న ప్రాంతాలను విడదీయడం వంటి 'గెర్రీమాండరింగ్' (ఉవతీతీఎఎజీనిటవతీతినిణ) చర్యలకు పాల్పడతాయనే విమర్శలు ఎప్పుడూ ఉంటాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నియోజకవర్గాల విభజన తీరు ఓటర్ల ప్రభావాన్ని మార్చివేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఈ మార్పుల కోసం ముందుచూపుతో అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనం (సెంట్రల్ విస్టా)లో సభ్యుల సీటింగ్ సామర్థ్యాన్ని పెంచడం దీనికి ప్రత్యక్ష నిదర్శనం. లోకసభలో 888 మంది, రాజ్యసభలో 384 మంది కూర్చునేలా అత్యాధునిక వసతులతో భవనాన్ని సిద్ధం చేయడం ద్వారా, భవిష్యత్తులో పెరగబోయే సభ్యుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఇప్పటికే కల్పించారు. ఇది కేవలం భవన నిర్మాణం మాత్రమే కాదు, భారత ప్రజాస్వామ్య పరిమాణం విస్తరిస్తుందనే సంకేతం. అయితే, ఈ విస్తరణలో ఆత్మవంచన చేసుకోకుండా, అన్ని రాష్ట్రాల హక్కులను కాపాడటం ముఖ్యం. దక్షిణ రాష్ట్రాల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని, రాజ్యసభ స్థానాల కేటాయింపులో లేదా ఆర్థిక సంఘం నిధుల పంపిణీలో ప్రత్యేక వెసులుబాటు కల్పించడం ద్వారా సమాఖ్య స్ఫూర్తిని చాటుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. ఈ పునర్విభజన ప్రక్రియ వల్ల మహిళా రిజర్వేషన్ల అమలుకు కూడా మార్గం సుగమం కానుంది. లోకసభ, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం అమలు కావాలంటే పునర్విభజన తప్పనిసరి. సీట్ల సంఖ్య పెరగడం వల్ల పురుష అభ్యర్థుల అవకాశాలకు పెద్దగా భంగం కలగకుండానే మహిళలకు ప్రాతినిధ్యం కల్పించే వీలుంటుంది. ఇది భారత రాజకీయాల్లో లింగ సమానత్వాన్ని సాధించడానికి ఒక గొప్ప అవకాశం. అదేవిధంగా, కొత్త నియోజకవర్గాల ఏర్పాటు వల్ల స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యత పెరుగుతుంది. పెద్ద నియోజకవర్గాల్లో సామాన్య కార్యకర్తలు నాయకులుగా ఎదగడం కష్టం, కానీ చిన్న నియోజకవర్గాల్లో ప్రజాబలం ఉన్న వ్యక్తులు అసెంబ్లీకి లేదా పార్లమెంటుకు ఎన్నికయ్యే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. ముగింపుగా చూస్తే, 2029 నాటికి అమలులోకి రానున్న నియోజకవర్గాల పునర్విభజన అనేది భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక మహా క్రతువు. ఇది కేవలం ఓటర్ల సంఖ్యను సరిచేయడం మాత్రమే కాదు, దేశ రాజకీయ దిశను మార్చే కీలక మలుపు.

## జర్నలిస్టులకు మార్గదర్శి కేశవ పిళ్ళై

దీవాన్ బహదూర్ పట్టు కేశవ పిళ్ళై (అక్టోబరు 8, 1860 – మార్చి 28, 1933) భారతీయ పాత్రికేయుడు, రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు. పట్టు కేశవపిళ్లే తమిళనాడు లోని ఉత్తర ఆర్కాటు జిల్లాలో వేంకటాచలం, సుబ్బమ్మ దంపతులకు 1860, అక్టోబరు 8వ తేదీన జన్మించాడు. మద్రాసులో ఇతని విద్యాభ్యాసం జరిగింది. ఆయన హిందూ పత్రికలో విలేఖరిగా తన వృత్తిని ఆరంభించాడు. అనంత పురం జిల్లా, గుత్తిలో కరెస్పాండెంటుగా ఆయన 1883లో తన 22వ యేట నియమించ బడ్డాడు. గుత్తిలో స్థిరపడటం వలన పట్టు కేశవపిళ్లెను ప్రజలు "గుత్తి కేశవపిళ్లె"గా పిలువ సాగారు. 1893, అక్టోబర్ 4వ తేదీన బ్రిటిష్ సైనికుల అత్యాచారం నుండి యిద్దరు హిందూ మహిళలను రక్షించే క్రమంలో, గుత్తిలోని రైలుగేటు కీపర్ గూళిపాలెం హంపన్న ప్రాణాలొడ్డాడు. ఈ సంఘటనలో బ్రిటిష్ సైనికులు హంపన్నను కాల్చి చంపారు. ఈ సంఘటన గురించి గుత్తి కేశవపిళ్లే హిందూ పత్రికకు వార్త పంపగా అది ప్రముఖంగా ప్రచురింప బడింది. ఈ వృత్తాంత మంతా హిందూ పత్రికలో రావడంతో ఇంగ్లీషు వారు ఆంగ్లేయులకు ఏర్పరిచిన ప్రత్యేకమైన ప్రతిపత్తులతో కూడిన కోర్టులో విచారణ జరిపించారు. అప్పట్లో కేశవపిళ్లే గుత్తిలో సెకెండ్ గ్రేడ్ ప్లీడర్‌గా ప్రాక్టీసు చేసేవాడు. ఈ సంఘటన గురించి బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా వాదించాడు. అక్కడ ఉన్న జ్యూరీ వారిలో అధికభాగం ఆంగ్లేయులు, మిగిలిన కొందరు వారిపై జీవనము ఆధారపడిన దుబాసీలు. కోర్టులో ఆ స్త్రీలు వ్యభిచారులని, హంపన్న వ్యభిచరింప జేసే వ్యాపారియని వ్యభిచారం విషయంలో డబ్బు ఎక్కువ తక్కువల్లో తమను కొట్టవచ్చాడని, ఆత్మరక్షణార్థం తాము కాల్చామని వాదించారు. వాదనలు నడుస్తూండగానే ఈ కేసుకు వ్యతిరేకంగా హిందూ పత్రికలో చాలా వార్తలు, అభిప్రాయాలు వచ్చాయి. చివరకు ఈ కేసులో వ్యభిచార వ్యవహారంలో తేడా రావడంతోనే ఈ ఘటన జరిగిందని, హంపన్న అమాయకుడేమీ కాదన్న వ్యాఖ్యలు చేస్తూ ఈ నేపథ్యంలో ఆంగ్ల సైనికుల దోషం ఏమీ లేదని తేల్చి, నిర్దోషులుగా విడిచి పెట్టాయి. ఇది జాత్యహంకారానికి ఉదాహరణ అంటూ హిందూ దినపత్రిక తీవ్రంగా ఖండించింది. స్థానికులు వీరుడైన హంపన్నపై ఇటువంటి ఘోరారోపణ చేయడాన్ని సహించలేక ఓ స్మారక చిహ్నం నిర్మించేందుకు ప్రయత్నాలు



మొదలు పెట్టారు. దీనికి హిందూ పత్రిక సహకరించి, తమ పత్రిక ద్వారా విరాళాల కోసం ప్రయత్నాలు సాగించింది. గ్రామస్థులు, హిందూపత్రికవారూ విరాళాలిచ్చిన దాతల సహకారంతో హంపన్న స్మారక చిహ్నాన్ని నిర్మించారు. స్మారక సంఘం వారు స్మారక చిహ్నం నిర్మాణానికి తొమ్మిది చదరపు టడుగుల స్థలాన్ని కొనుగోలు చేసి, దానిపై ఏడడుగుల ఎత్తుగల రాతిస్తంభం నిలబెట్టి, దానికి ఓ స్మారక ఫలకాన్ని వ్రాయించి పెట్టారు. చుట్టూ ఆవరణ గోడ కూడా కట్టించారు. ఆ శిలాఫలకంపై ఆంగ్లంలో ఈ క్రింది విధంగా చెక్కారు. స్మారకచిహ్నం ఏర్పాటు, తమకు అవమాన కరమని కొందరు బ్రిటీష్ అధికారులకు తోచి, స్థల విక్రయం రద్దుచేయాలని ప్రయత్నించారు. కాని వ్రాయించిన దస్తావేజు విస్పష్టముగా నుండడం, దానిలో కూడా స్థలం కొనుగోలు స్మారక చిహ్నం నెలకొల్పేందుకే నన్న సంగతి వ్రాసి వుండడం కారణాలతో ఏమీ చేయలేక పోయారు. డిప్యూటీ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ సూపరింటెండెంట్ అయిన లెగ్గట్ ఈ స్మారక చిహ్నాన్ని చూసి చాలా ఆగ్రహించారు. దీనిని ఎలాగైనా తొలగించాలని సిఫారసు చేస్తూ చెన్నపట్టణ ప్రభుత్వం వారికి వ్రాశారు. గుత్తి విలేఖరి యైన కేశవపిళ్లెపై రాజద్రోహ నేరం కింద కేసు నమోదు చేయాలని ప్రయత్నాలు చేశారు. ఐతే ఇవేవీ జరగలేదు. మద్రాసు గవర్నర్ వెన్లక్ ప్రభుత్వం హంపన్న స్మారక చిహ్నం ఏమీ చేయరాదన్న ఉత్తర్వు చేసింది. ఈ సంఘటనతో హంపన్నతో పాటుగా గుత్తి కేశవపిళ్లే కూడా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాడు. హంపన్న వృత్తాంతంతో ఆయనను స్థానిక ప్రభుత్వం గుర్తించి అనంతపురం, కర్నూలు, బళ్ళారి జిల్లాలకు జిల్లా బోర్డు సభ్యుడిని చేసింది. 1916–17లో ఇతడు కాంగ్రెస్ సభ్యునిగా చురుగ్గా పని చేశాడు. మద్రాసు శాసన మండలి సభ్యునిగా ఎన్నుకో బడ్డాడు. ఆయన గుత్తి తాలూకా బోర్డు ఉపాధ్యక్షుడిగా కూడా పని చేశాడు. మద్రాసు ఫారెస్ట్ సభ్యుడిగా సేవలను అందించాడు. శ్రీలంకలోని భారతీయ వర్తకుల కోరిక మేరకు అక్కడికి వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను సమర్పించాడు. 1885లో బొంబాయిలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ ప్రథమ మహాసభకు అయన హాజరయ్యాడు. కేశవ పిళ్ళై గుత్తి నగరపాలికకు ఎన్నికై, నగర పాలిక సభ్యుడుగా పనిచేశాడు. చివరకు ఆయన నగర పాలికలకు ప్రాతినిధ్యం వహించడానికి మద్రాసు శాసన మండలికి ఎన్నికయ్యాడు. కేశవ పిళ్ళై తన తొలినాటి నుండి రాజకీయాల్లో ఆసక్తి చూపాడు. 1885, డిసెంబరు 28న బొంబాయిలో జరిగిన తొలి భారత జాతీయ కాంగ్రేసు సమావేశంలో, గుత్తి పట్టణ ప్రతినిధిగా పాల్గొన్నాడు. ఆ తర్వాత మరింత తీవ్రవాద పద్ధతులను అవలంబించి కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్ళాడు. ఆయన జస్టిస్ పార్టీని, ద్రవిడ ఉద్యమాన్ని గట్టిగా వ్యతిరేకించాడు. కేశవ పిళ్ళై మద్రాసు శాసన మండలిలో చాలాకాలం పాటు పనిచేశాడు. సభలో అనేక సంస్కరణా ప్రతిపాదనలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు దక్కుతుంది. పానగల్ రాజా ప్రభుత్వం ఆమోదించిన జైలు మార్గదర్శకాలు, జైలు కమిషన్ యొక్క ప్రధాన రచయిత పిళ్ళై. మద్రాసు అటవీ కమిషన్ సృష్టికర్త కూడా ఆయనే. ఆ తర్వాత కేశవ పిళ్ళై శాసనమండలి ఉపాధ్యక్షుడిగా కూడా ఎన్నికై, ఆ హోదాలో కొంతకాలం పని చేశాడు. ఆయన సేవా దృక్పథాన్ని గుర్తించి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఇతడిని రావు బహద్దూర్ బిరుదుతో సత్కరించింది.

## సమరమా.. సామరస్యమా?

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్న వేళ, ప్రపంచమంతా ఒక్కటే ప్రశ్న.. శాంతి నెలకొంటుందా లేక మహా సంగ్రామం మొదలవుతుందా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఐదు రోజుల గడువు శుక్రవారంతో (మార్చి 26) ముగుస్తుండటంతో.. ఒమన్ వేదికగా జరిగిన రహస్య చర్చలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అసలు ఒమన్ లో ఏం జరిగింది కొందరు అలాంటి సమావేశమే జరగలేదని చెప్తున్నా.. జరుగుతున్న ఒక్కో పరిణామం, ఆధారాలు చూస్తే సమావేశం జరిగినట్టు స్పష్టంగా తెలుస్తున్నది. మరి ఆ సమావేశంలో ఏ విషయాలు చర్చకు వచ్చాయి అసలు ఆ సమావేశంలో పాల్గొన్న నేతలు ఎవరు ఒకవేళ యుద్ధ విరామం సానుకూల ఫలితాలు ఇస్తే సరేసరి.. లేదంటే ప్రపంచం మొత్తం తల్లకిందులు అయ్యే ప్రమాదంఉన్నది. ముందుగా ఆ సమావేశంలో ఏం జరిగిందో చూద్దాం.. ఒమన్ రాజధాని మస్కట్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్‌కి అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, అధ్యక్షుడు ట్రంప్ సలహాదారు జారెడ్ కుష్నర్ 20వ తేదీన చేరుకున్నారు. విట్కాఫ్ సాధారణంగా ఏ విదేశీ ప్రయాణం చేసినా తన సొంత విమానాన్నే వాడుతుంటారు. ఒమన్‌కి కూడా ఆయన ఆ విమానాన్నే వాడారు. ఈ వివరాలను అంతర్జాతీయ విమానాలను ట్రాకింగ్ చేసే ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ అనే సంస్థ ఫ్లైట్ నంబర్‌తో సహా వెల్లడించింది. వీళ్లిద్దరూ అదేరోజు సాయంత్రం ఒమన్ విదేశాంగ మంత్రి బదర్ అల్బుసైదీతో భేటీ అయ్యారు. ఇరాన్ ప్రతిపాదిస్తున్న ప్రతిపాదనలపై ప్రాథమిక చర్చలు జరిపారు. ఆ మరునాడే అంటే 21వ తేదీన ఒమన్‌కు చెందిన అధికారిక గల్ఫ్ స్ట్రీమ్ అనే విమానంలో ఇరాన్ ప్రతినిధులు మస్కట్ చేరుకున్నారు. ఆ రోజు 10 గంటలనుంచి 22వ తేదీ రాత్రి 7గంటల వరకు ఇరాన్ ప్రతినిధులతో పరోక్ష చర్చలు జరిగాయి. అయితే ఇరాన్, అమెరికా ప్రతినిధులు ఒకే గదిలో కూర్చుని సమావేశం కాకుండా.. వేర్వేరు గదుల్లో కూర్చుని ఉండగా.. ఒమన్ ప్రతినిధులు ఇరు దేశాల నేతలకు మధ్య షటిల్ రాయబారం నడిపారు. ఈ చర్చల్లో ఇరాన్ మజ్లిస్ (పార్లమెంట్) స్పీకర్ గాలిబాఫ్ సన్నిహితుడు ఇరాన్ అణు చర్చల ప్రతినిధి అలీ బఘేరి కని సహా ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ చర్చలపై రాయిటర్స్, అల్ జజీరా, ఏపీ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలు కూడా ఇచ్చాయి. ఇజ్రాయెల్ మీడియా కూడా స్పీకర్ గాలిబాఫ్, విదేశాంగ మంత్రి అరాగ్చీని దాడుల నుంచి తాత్కాలిక రక్షణ కల్పించినట్లు వెల్లడించింది. ఈ చర్చల్లో అమెరికా పదిహేను డిమాండ్లు ప్రతిపాదించగా.. అందులో ప్రధానమైనవి ఇలా ఉన్నాయి..



1. ఇరాన్ తన సైనిక, అణు సామర్థ్యాన్ని తగ్గించుకోవాలి. 2. 60% శుద్ధి చేసిన యురేనియం నిల్వలను అప్పగించాలి. 3. హోర్ముజ్ జలసంధిని మూసివేయబోమని హామీ ఇవ్వాలి. 4. సుదూర శ్రేణి క్షిపణి పరీక్షలను తక్షణమే నిలిపివేయాలి. 5. లెబనాన్ (హిజ్బుల్లా), యెమెన్ (హౌతీలు) వంటి గ్రూపులకు సైనిక సాయాన్ని ఆపాలి. ఇరాన్ ఈ చర్చల్లో నాలుగు కీలక షరతులు ముందుకు తెచ్చింది. 1. తమ దేశ చమురును ప్రపంచ మార్కెట్లో స్వేచ్ఛగా అమ్ముకోవడానికి అనుమతించాలి, అమెరికా ఆంక్షలను ఎత్తివేయాలి. 2. పవర్ ప్లాంట్లు, అణు కేంద్రాలతోపాటు సైనిక స్థావరాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేయబోమని గ్యారెంటీ ఇవ్వాలి. 3. అగ్రనేతలను (సుప్రీం లీడర్ ముజ్తబా ఖమేనీ వంటి వారిని) టార్గెట్ చేసే 'రెజీమ్ చేంజ్' కుట్రలను ఆపాలి. 4. విదేశీ బ్యాంకుల్లో నిలిచిపోయిన నిధులను వెంటనే విడుదల చేయాలి. ఇలా ఎవరి డిమాండ్లు వారు ప్రతిపాదించినా.. 'ఎవరు ముందు తగ్గాలి' అన్న పాయింట్ వద్ద చర్చలు ప్రస్తుతానికి ముగిశాయి. విట్కాఫ్, కుష్నర్ మధ్యవర్తిత్వానికి ఇరాన్ నేతలు సుముఖంగా లేరు.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తో చర్చలను మాత్రమే అంగీకరిస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది. 26 తర్వాత ఎప్పుడైనా పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌లో వాన్స్, ఇరాన్ నేతలకు మధ్య చర్చలు జరుగనున్నాయి. ఇప్పటికే అధ్యక్షుడు ట్రంప్ సైతం వాన్స్, రూబియోలను మధ్యవర్తులుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒకవేళ శుక్రవారం (26వ తేదీ) నాటికి చర్చలు కొలిక్కి రాకపోతే, యుద్ధం మరింత ముదిరే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో రెండు దేశాలు ఇప్పటికే తమ టార్గెట్లను సిద్ధం చేసుకున్నాయి. చర్చలు విఫలమైతే అమెరికా ఇరాన్ లోని ప్రధాన చమురు ఎగుమతి కేంద్రం ఖార్గ్ ఐల్యాండ్ ను టార్గెట్ చేసే అవకాశం ఉన్నది. ఇరాన్ సైతం ప్లాన్ బీలో ఉన్నది. చర్చలు విఫలమైన మరుక్షణం అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు భీకరమైన ప్రతిదాడులు చేసేందుకు రెడీ అవుతున్నది. అమెరికా సన్నిహిత దేశమైన యూఏఈని ప్రధానంగా టార్గెట్ చేసే అవకాశం ఉన్నది. దీంతోపాటు గల్ఫ్ దేశాలకు అత్యంత ముఖ్యమైన డీశాలినేషన్ (సముద్రనీటిని తాగునీరుగా మార్చేవి) ప్లాంట్లను దెబ్బతీసేందుకు అవకాశం ఉన్నది. చర్చలు విఫలమైతే ఇరాన్ నష్టపోయేదానికంటే వందరెట్లు ప్రపంచదేశాలు నష్టపోనున్నాయి. ఇప్పటికే 100డాలర్లకుపైన ఉన్న చమరు ధరలు హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టు బిగిస్తే 150డాలర్లు దాటే ప్రమాదం ఉన్నది. అదే జరిగితే భారత్ లో లీటర్ పెట్రోల్ రూ.150నుంచి రూ.200వరకు వెళ్లవచ్చు. ఇది భారత్ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చే ప్రమాదం ఉన్నది. ఇప్పటికీ మన దేశం ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగంలో అతి తక్కువ స్థాయిలో ఉండటం కూడా దీనికి ఒక కారణం. మొత్తానికి ఒక యుద్ధం మొత్తం ప్రపంచాన్ని తలకిందులు చేయబోతున్నది. అంతర్జాతీయ సంక్షోభానికి అమెరికా, ఇజ్రాయెల్ బాధ్యులుగా మిగలనున్నాయి.

## తెలుగు సినీ రంగ అగ్రనటుడు

చిత్తూరు నాగయ్య (1896– 1973) తెలుగు సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిన మహా నటుడు. భక్తి ప్రధాన పాత్రలు, చారిత్రక, సామాజిక పాత్రల్లో ఆయన అపూర్వమైన ప్రతిభను కనబరిచారు. నటుడిగా, గాయకుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన తెలుగు నాట అగ్రశ్రేణి కళాకారుడిగా గుర్తింపు పొందారు. చిత్తూరు నాగయ్య 1896 మార్చి 28న ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా, రేపల్లె గ్రామంలో జన్మించారు. ఆయన అసలు పేరు ఉప్పలదడియం నాగయ్య శర్మ. చిన్ననాట నుండే నాటకాలపై ఆసక్తి పెంచుకున్న నాగయ్య, విద్యాభ్యాసం పూర్తయ్యాక ప్రభుత్వ ఉద్యోగం చేపట్టారు. అయితే, ఆయన హృదయం కళలపైనే ఆసక్తిగా ఉండడంతో, ఉద్యోగాన్ని వదిలేసి నాటక రంగంలో ప్రవేశించారు. సంగీతంపై గాఢమైన ప్రేమ ఉండటంతో కర్ణాటక సంగీతం లో శిక్షణ తీసుకున్నారు. నాగయ్య తన నటనా ప్రస్థానాన్ని నాటకాల ద్వారా ప్రారంభించారు. సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, బిల్లా – రంగనాథం వంటి నాటకాలలో ఆయన అద్భుతంగా నటించి, ప్రేక్షకుల అభిమానం పొందారు. ఆయన భావ ప్రదర్శన, సంభాషణా నైపుణ్యం, సంగీత ప్రతిభ నటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాటక రంగంలో అందరినీ ఆకట్టుకున్న నాగయ్య, సినిమాల వైపు మళ్ళారు. 1937లో "గృహలక్ష్మి" చిత్రంతో నాగయ్య సినీ రంగంలో అడుగు పెట్టారు. ఈ సినిమా ఆయనకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆయన ప్రధానంగా పౌరాణిక, భక్తి ప్రధాన, చారిత్రక చిత్రాల్లో గొప్ప పాత్రలు పోషించి, తెలుగు సినిమా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడే స్థాయికి ఎదిగారు. నాగయ్య నటించిన కొన్ని అత్యంత ప్రఖ్యాత చిత్రాలలో...భక్త పోతన (1942)లో పోతనగా ఆయన నటన అపురూపం, త్యాగయ్య (1946)లో త్యాగరాజ స్వామిగా ఆయన జీవించేసినంత గొప్ప నటన, శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం (1939)లో శ్రీవేంకటేశ్వరునిగా విశిష్టమైన నటన మరపు రానివి. అలాగే భక్త రామదాసు (1943)లో భక్త రామదాసుగా నటించి ప్రేక్షకుల గుండెల్లో నిలిచి పోయారు. యోగి వేమన (1947)లో యోగి వేమన పాత్రలో అద్భుతమైన అభినయం చూపారు. స్వర్గసీమ (1945)లో సామాజిక చిత్రంలో కూడా తన ప్రతిభను ప్రదర్శించారు. మల్లీశ్వరి (1951)లో ముఖ్యపాత్ర పోషించి ప్రేక్షకులను మెప్పించారు.

# నోటి పరిశుభ్రత కోసం మౌత్‌వాష్ !



'నోటి పరిశుభ్రత కోసం మౌత్ వాష్ వాడండి' అని చాలామంది చెబుతుంటారు. కానీ రోజూ వాడితే మాత్రం దానివల్ల మీ శరీరానికి నష్టం కలుగుతుందని ఎవరైనా చెప్పారా? ఎందుకంటే.. నోరు కేవలం పరిశుభ్రతకు సంబంధించినది మాత్రమే కాదు. అది మీ హృదయ నాళ వ్యవస్థలో భాగం. కాబట్టి మౌత్ వాష్ (నోటి ద్వారా పుకిలించే లిక్విడ్) ఉపయోగించే ముందు దానివల్ల లాభమా? నష్టమా అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇటీవల పరిశోధనలు సైతం ఇదే హెచ్చరిస్తు?న్నాయి. ఆ వివరాలేమిటో చూద్దామా! ఓరల్ హైజీన్ అనేది మొత్తం ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. అలాగనీ ప్రతీ రోజు లేదా ఎక్కువగా మౌత్ వాష్ వాడితే మాత్రం నష్టోయే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఎందుకంటే కొన్ని రకాల యాంటీ బ్యాక్టీరియల్ మౌత్ వాష్‌లు వాడినప్పుడు, అవి నోటిలోని ఆరోగ్యానికి మేలు బ్యాక్టీరియాలను కిల్ చేస్తాయని చెబుతున్నారు. నోరు కేవలం దంతాలు, చిగుళ్ల మాత్రమే పరిమితం కాదు, శరీరంలోని కార్డివాస్క్యులర్ వ్యవస్థలో భాగం. నోటిలోని కొన్ని మంచి బ్యాక్టీరియాలు ఆహారంలోని నైట్రేట్‌ను 'నైట్రైట్'గా మార్చి, దాని నుంచి నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్తనాళాలను విస్తరింపజేసి, రక్త ప్రవాహాన్ని ఽ అధిక రక్తపోటును నియంత్రిస్తాయి. అయితే యాంటీ బ్యాక్టీరియల్ మౌత్ వాష్, ముఖ్యంగా క్లోర్హెక్సిడిన్ లేదా అదర్ స్ట్రాంగ్ ఫార్ములాస్ ఉపయోగించినప్పుడు ఈ బ్యాక్టీరియాలను అది చంపేస్తుంది. దీంతో నోటిలో నైట్రైట్ ఉత్పత్తి తగ్గి, రక్తంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవెల్స్ పడిపోతాయి. ఫలితంగా రక్తపోటు పెరగడం, రక్త నాళాల సౌలభ్యం తగ్గండి వంటి సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే డాక్టర్ల సలహా లేకుండా మౌత్ వాష్‌లు తరచుగా వాడకూడదని సూచిస్తున్నారు. యాంటీ సెప్టిక్ మౌత్‌వాష్ ఉపయోగించిన వారిలో సిస్టాలిక్ బ్లడ్ ప్రెజర్ 2-5 ఎఎఊణ పెరిగినట్లు అనేక చిన్న చిన్న క్లినికల్ ట్రయల్స్‌లో వెల్లడైనట్లు నిపుణులు చెబుతున్నారు. మూండేండ్లపాటు జరిగిన ఒక ముఖ్యమైన అధ్యయనం కూడా రోజుకు రెండుసార్లు లేదా అంతకంటే ఎక్కువసార్లు మౌత్‌వాష్ ఉపయోగించేవారిలో హైపర్‌టెన్షన్ రిస్క్ రెట్టింపు అయినట్లు తేలింది. మరికొన్ని అధ్యయనాలు డయాబెటిస్ ప్రమాదం కూడా పెరగవచ్చని సూచిస్తున్నాయి. అయితే ఇవన్నీ ప్రధానంగా యాంటీ బ్యాక్టీరియల్ మౌత్‌వాష్‌ల వల్ల జరిగే నష్టాలు మాత్రమే. సాధారణ ఫ్లోరైడ్ మౌత్‌వాష్‌లవల్ల ఇంత ఎక్కువగా ప్రభావం ఉండకపోవచ్చు.

# వాకింగ్ చేయకుండానే బరువు తగ్గాలా!



డైటింగ్, వాకింగ్ అవసరం లేకుండానే బరువు తగ్గాలనుకునే వారికి సామల గంజి చక్కటి పరిష్కారం. ప్రోటీన్లతో నిండిన ఈ చిరుధాన్యం, రాత్రిపూట తీసుకోవడం ద్వారా ఆకలిని నియంత్రించి, కేవలం పది రోజుల్లోనే బరువు తగ్గడంలో సహాయపడుతుంది. సామలను నానబెట్టి, ఉప్పు, జీలకర్ర, కొత్తిమీర, మిరియాల పొడితో వండుకుని రుచికరంగా తీసుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే చాలామందికి డైటింగ్ నియమాలు, శారీరక శ్రమ లేకుండానే ఫలితాలు సాధించాలనే కోరిక ఉంటుంది. అలాంటి వారి కోసం సామల గంజి ఒక సమర్థవంతమైన, సులభమైన పరిష్కారంగా నిలుస్తుంది. ఇది కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా, శరీరానికి అవసరమైన ప్రోటీన్లను అందించడానికి కూడా దోహదపడుతుంది. సామలు, చిరుధాన్యాల కోవకు చెందినవి, బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ చిరుధాన్యాన్ని వ్యక్తిగతంగా 45 రోజులు తీసుకోవడం ద్వారా గణనీయమైన బరువు తగ్గిన అనుభవం ఉందని నిపుణులు చెబుతున్నారు. సామల గంజి తయారీ, వినియోగ పద్ధతి ఇక్కడ తెలుసుకోండి. నానబెట్టడం: ఒక పెద్ద గ్లాసు సామలను శుభ్రంగా కడిగి, రెండు గ్లాసుల నీటిలో కనీసం మూడు నుండి గరిష్టంగా ఎనిమిది గంటల పాటు నానబెట్టాలి. చిరుధాన్యాలను నానబెట్టకుండా ఉపయోగించకూడదు. వంట: నానబెట్టిన సామలను అదే నీటితో అధిక మంటపై ఉడికించుకోవాలి. రుచి కోసం: తగినంత ఉప్పు వేసి, బాగా ఉడికించుకోవాలి. రుచి కోసం జీలకర్ర వేసి ఉడికించడం వల్ల గంజికి మంచి సువాసన వస్తుంది. అదనపు పదార్థాలు: క్యారెట్, బీట్రూట్, బీన్స్, పచ్చిమిరపకాయలు, ఉల్లిపాయలు లాంటి కూరగాయలను చేర్చుకోవడం వల్ల పోషక విలువలు పెరిగి, గంజి మరింత రుచిగా మారుతుంది. కూరగాయలను నేరుగా గంజితో పాటు ఉడికించుకోవచ్చు లేదా విడిగా ఉడికించి తర్వాత కలపవచ్చు. చివరిగా: గంజి బాగా ఉడికిన తర్వాత, కొత్తిమీరను తప్పనిసరిగా వేసుకోవాలి. కావాలనుకుంటే కొద్దిగా అల్లం కూడా జోడించవచ్చు. చివరగా, స్టవ్ ఆపివేయడానికి ముందు అర టీస్పూన్ లేదా కొద్దిగా ఎక్కువ మిరియాల పొడినిచేర్చి బాగా కలపాలి. దీంతో వేడి వేడి సామల గంజి సిద్ధంగా ఉంటుంది. వంట సమయం సుమారు 10-12 నిమిషాలు పడుతుంది. ఎక్కువసేపు నానబెడితే వంట సమయం తగ్గుతుంది. ఎప్పుడు తీసుకోవాలి: బరువు తగ్గాలనే లక్ష్యం ఉన్నవారు రాత్రిపూట 7:30 లోపు ఈ సామల గంజిని తీసుకోవాలి. కూరగాయలు కలిపి ఒక కప్పు నిండా తీసుకుంటే ఆకలి వేయకుండా ఉంటుంది. పది రోజుల్లోనే అద్భుతమైన ఫలితాలను గమనించవచ్చని పలువురు పేర్కొంటున్నారు. ఒకవేళ రాత్రి పూట మళ్ళీ ఆకలి అనిపిస్తే, నిద్రపోయే ముందు మజ్జిగ తాగవచ్చు. మజ్జిగ, పల్చటి సాంబార్ లేదా ఇంట్లో మిగిలిన కూరలను కూడా 7:30 లోపు తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారని చెబుతారు. ఈ సామల గంజి సాధారణ బరువు తగ్గించే పద్ధతులతో పాటు ప్రోటీన్లను అందిస్తుంది.

# కొబ్బరినీళ్లు, ఉసిరి రసం..
# శరీరానికి ఎక్కువ చల్లదనాన్ని ఇస్తుంది



ఆయుర్వేదం ప్రకారం, కొబ్బరినీళ్లు మరియు ఉసిరి రసం రెండూ కూడా శరీర ఉష్ణోగ్రతను తగ్గించే గుణాలను కలిగి ఉన్నాయి. కానీ, వీటి పనితీరులో కొంత వ్యత్యాసం ఉంటుంది. ఎండలో తిరిగి వచ్చినప్పుడు మన శరీరానికి తక్షణమే హైడ్రేషన్ అవసరం. ఎండ నుండి వచ్చి వెంటనే చల్లదనాన్ని కోరుకుంటే కొబ్బరినీళ్లే ఉత్తమం. ఎందుకంటే ఇవి శరీరంలోని నీటి శాతాన్ని వేగంగా భర్తీ చేస్తాయి. అదే ఉసిరి రసం అయితే శరీర అంతర్గత ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించడానికి కొంత సమయం తీసుకుంటుంది. వేసవి కాలం వచ్చిందంటే చాలు.. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుంటాడు. మాడు పగిలే ఎండల వల్ల శరీరం త్వరగా వేడెక్కి, నీరసం మరియు డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం పొందడానికి మనం రకరకాల పానీయాలను ఆశ్రయిస్తుంటాం. ముఖ్యంగా కొబ్బరినీళ్లు, ఉసిరి రసం శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయని మనకు తెలుసు. అయితే, ఈ రెండింటిలో ఏది ఉత్తమం? ఏది వేగంగా ఫలితాన్ని ఇస్తుంది? కొబ్బరినీళ్లలో 95.5 శాతం నీరు ఉంటుంది. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ బి కాంప్లెక్స్ మరియు సి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఎండలో ఎక్కువసేపు తిరిగిన తర్వాత కొబ్బరినీళ్లు తాగితే, శరీర ఉష్ణోగ్రత వెంటనే తగ్గుతుంది. ఇందులో ఉండే పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ శరీరానికి కావాల్సిన హైడ్రేషన్‌ను తక్షణమే అందిస్తాయి. అందుకే డీహైడ్రేషన్ బారిన పడిన వారికి ఇది మొదటి ఎంపిక. ఉసిరిలో విటమిన్ సి అపారంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఉసిరి రసం తాగిన వెంటనే శరీరం చల్లబడదు. ఇది క్రమంగా శరీర వేడిని నియంత్రిస్తుంది.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఉసిరి రసం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా దీర్ఘకాలికంగా శరీరం వేడెక్కకుండా ఉంటుంది. నిద్రలేవగానే ఖాళీ కడుపుతో ఉసిరి రసం తాగడం వల్ల రోజంతా శరీరం తేజస్సుతో ఉంటుంది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు కొబ్బరినీళ్లు తాగడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురికాకుండా ఉంటుంది. ఏ పానీయం అయినా మితంగా తీసుకోవడం ఆరోగ్యకరం. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు లేదా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని రోజూ తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఈ వేసవిలో ప్రకృతి ప్రసాదించిన ఈ సహజ పానీయాలతో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## మిల్లెట్స్‌తో ఇలా పలావ్ చేసి తింటే..
## ఆరోగ్యం డబుల్, రుచి ట్రిపుల్



మిల్లెట్స్‌తో కూడా పలావ్ చేసి తింటారు. దీని గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. ఇది రుచికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది. ఈ రెసిపీని సరైన కొలతలతో చేసి తింటే రుచి అదిరిపోద్ది. ఈ రెసిపీని ఎక్కువగా కొర్రలతో చేసి తింటారు. దీనిలో ఫైబర్, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. దీనిలో మిల్లెట్స్, కూరగాయలు వేస్తారు. ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్ కు ఇది పర్ఫెక్ట్. తక్కువ నీరుతో చేస్తే టేస్ట్ నెక్ట్స్ లెవెల్ అని చెప్పుకోవాలి.కావాల్సిన పదార్థాలు : మిల్లెట్స్, నాలుగు బిర్యానీ ఆకు, 5 లవంగం, 4 యాలకులు, ఉల్లిపాయలు ముక్కలు , కట్ చేసిన పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ అల్లం-వెల్లుల్లి , క్యారెట్, ఉప్పు, కారం, నూనెను తీసుకోవాలి. మిల్లెట్ పులావ్ ను ఎలా తయారు చేయాలంటే? ముందుగా ఒక కప్పు మిల్లెట్స్‌ను తీసుకుని వాటిని ఒకటికి రెండు సార్లు కడిగి ఒక గంట పాటు నానబెట్టి పక్కన పెట్టుకోవాలి. ఇక ఇప్పుడు స్టవ్ వెలిగించి కుక్కర్‌లో కొద్దిగా నూనె వేసి అది వేడయ్యాక దాచిన చెక్క, లవంగం, నాలుగు యాలకులు, మసాలాలు కూడా వేసి బాగా వేయించాలి.

# ఆ సమస్యలకు అద్భుతమైన ఔషధం



ఆధునిక జీవనశైలి సమస్యలకు ఎండు ద్రాక్ష (కిస్‌మిస్) నీరు ఒక సహజ పరిష్కారం. ప్రతిరోజూ ఎండు ద్రాక్షలను నానబెట్టి ఆ నీటిని సేవించడం ద్వారా అధిక బరువు, రక్తపోటు, డయాబెటిస్ నియంత్రంచబడతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఐరన్ లోపం, రక్తహీనత, జీర్ణ, లైంగిక సమస్యలు దూరం అవుతాయి. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేసి 10 రోజుల్లోనే మంచి ఫలితాలను అందిస్తుంది.ఎండుద్రాక్ష (కిస్‌మిస్) లో శరీరానికి మేలు చేసే ఎన్నో పోషకాలు దాగున్నాయి. రుచికరంగా ఉండే కిస్‌మిస్‌ను తీపి పదార్థాలలో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఎండు ద్రాక్షలో ప్రొటీన్లు, ఐరన్, విటమిన్లు, ఫైబర్, ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే.. రాత్రంతా నీళ్లలో నానబెట్టిన ఎండు ద్రాక్ష నీరు పరగడుపున తాగడం వల్ల ఎన్నో సమస్యలు దూరం అవుతాయని.. లైంగిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కిస్ మిస్ నీటితో జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు మలబద్ధకం తగ్గుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరిచి, రక్తాన్ని పెంచి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. యాంటీఆక్సిడెంట్లతో కూడిన ఈ నీరు చర్మ ఆరోగ్యానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా ఎదురయ్యే అనేక ఆరోగ్య సమస్యలకు ఎండు ద్రాక్ష నీరు ఒక సహజసిద్ధమైన, సమర్థవంతమైన పరిష్కారం. ఈ పానీయాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా కేవలం 10 రోజుల్లోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఈ డ్రింక్ ప్రధానంగా అధిక బరువు సమస్యకు చెక్ పెడుతుంది. దీనిలోని లెప్టిన్, గ్రిలిన్ వంటి సమ్మేళనాలు ఆకలిని తగ్గించి, అతిగా ఆహారం తీసుకోవడాన్ని నియంత్రిస్తాయి. తద్వారా సహజంగా బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.. డయాబెటిస్ స్థాయిలను అదుపులో పెడుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో కూడా ఎండు ద్రాక్ష నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ఎండు ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర కణాలకు హాని కలిగించే పదార్థాల నుంచి రక్షణను అందిస్తాయి. ఫెరులుక్ యాసిడ్, రూటీన్, క్వెలెటిన్, ట్రాన్స్ కంప్టరిక్ యాసిడ్ వంటి సమ్మేళనాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఎండు ద్రాక్షలో సహజసిద్ధమైన చక్కెర తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత ఎండు ద్రాక్ష తీసుకోవడం వల్ల ఇన్సులిన్ నియంత్రణలో ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ బ్యాలెన్స్ కూడా నిర్వహించబడుతుంది. ఎండు ద్రాక్ష నీరు ఒక సహజసిద్ధమైన డిటాక్సిఫైర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరిచి, మలినాలను తొలగిస్తుంది. జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. కడుపులో యాసిడ్ సమస్యలు ఉన్నవారు ఈ నీటిని తాగడం వల్ల తక్షణ ఉపశమనం పొందుతారు.కిస్‌మిస్ నీటిని తాగడం వల్ల లైంగిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.. ఎండుద్రాక్ష, తెనే కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. పురుషులలో స్టామినా పెరగడంతోపాటు స్పెర్మ్ కౌంట్, నాణ్యతను పెంచడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు. ఈ ఆరోగ్యకరమైన డ్రింక్‌ను తయారు చేయడానికి 10 ఎండు ద్రాక్షలను శుభ్రంగా కడిగి ఐదు గంటల పాటు నీటిలో నానబెట్టాలి. నానబెట్టిన తర్వాత, ద్రాక్షలను బాగా పిసికి, ఆ నీటిని వడగట్టాలి. ఈ నీటిని ఉదయం పూట తీసుకోవడం మంచిది. నీటితోపాటు ఆ కిస్‌మిస్ లను కూడా తీసుకోవచ్చు.. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఒక టీస్పూన్ నిమ్మరసం కలిపి తాగడం వల్ల శరీరం ఐరన్‌ను మెరుగ్గా గ్రహిస్తుంది.

# టర్మ్ ఇన్సూరెన్స్‌తో రికార్డ్ క్రియేట్ చేస్తారా

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్‌లో అత్యంత ఆకర్షణీయమైన ప్రకటన "ఇందిరమ్మ ఫ్యామిలీ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్". డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రకారం, 2026 జూన్ 2 నుంచి రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ ఈ పథకం వర్తిస్తుందనడం వల్ల ఈ హామీ సాధారణ సంక్షేమ పథకాన్ని మించిన రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పథకం కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఒక్కసారిగా ఆర్థికంగా కుంగిపోకుండా రక్షించే సోషల్ సెక్యూరిటీ స్కీం అనొచ్చు. ఉపముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగంలో చెప్పినట్టు తెలంగాణ యే దేశంలో మొదటిదా అంటే కాదని చెప్పొచ్చు. ఎందుకంటే నాగాలాండ్ ఇప్పటికే పేరుతో 2024 ఆగస్టు 15న ఒక రాష్ట్రవ్యాప్త కుటుంబ-ఆధారిత బీమా మోడల్‌ను ప్రారంభించింది. ఆ పథకంలో కుటుంబ పోషకుడు మరణించినప్పుడు రూ.2 లక్షల జీవిత బీమా కల్పించింది. అయితే లబ్ధిదారుల సంఖ్యాపరంగా చూస్తే కేవలం 2.5 లక్షల కుంటుంబాలు మాత్రమే అంటే తెలంగాణ లబ్ధిదారుల్లో అవి కేవలం 2.1 శాతం మాత్రమే.. అందువల్ల తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం కాదు కానీ కోటీ పదిహేను లక్షల కుటుంబాలు లక్ష్యంగా ఇంత పెద్ద స్థాయి పథకం మాత్రమే తెలంగాణ మాత్రమే అని చెప్పొచ్చు. ఇప్పటికే కేంద్రం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనతో పోల్చితే... ఖఓఏఏఃజ వ్యక్తిగత జీవిత బీమా పథకం. దానిలో ఏదేని కారణంతో బీమా పొందిన వ్యక్తి మరణిస్తే రూ.2 లక్షల కవరేజ్ ఉంటుంది. అందులో చేరేందుకు 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు వారై ఉండాలి. ఈ పథకం బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఖాతా ద్వారా, ప్రతి సంవత్సరం రూ.436 ప్రీమియం మన బ్యాంకు ఖాతా నుంచి ఆటో-డెబిట్ అవుతోంది. అంటే ఇది అందరికీ అందే సార్వత్రిక పథకం కాదు; వ్యక్తిగతంగా నమోదు చేసుకుని పథకంలో చేరితేనే వర్తిస్తుంది. తెలంగాణ ప్రకటించిన పథకం మాత్రం మరింత విస్తృతమైంది. ఇది కుటుంబం ఒక యూనిట్‌గా, రూ.5 లక్షలు బీమా కవరేజీ వర్తిస్తుంది. పైగా ప్రభుత్వం దీన్ని సంక్షేమ హామీగా ప్రకటిస్తోంది, ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ తేడా చిన్నది కాదు ఒకరకంగా చెప్పాలంటే ప్రజాసంక్షేమ విధానంలో చాలా పెద్ద ముందడుగు.



"ఇందిరమ్మ ఫ్యామిలీ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్"కు సంబంధించిన పూర్తి విధి విధానాలింకా రూపొందించలేదు. కేంద్ర పథకం ఖఓఏఏఃజతో తెలంగాణ స్కీమ్‌ను కలపగలరా అనే ఆలోచనపై ఇప్పటికెలాంటి స్పష్టతా లేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పలు వెసులుబాట్లు పరిశీలించొచ్చు. ఒకటి, రాష్ట్రమే సొంతంగా ఒక గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం నడపడం. రెండోది, ఖఓఏఏఃజని ఆసరా చేసుకుని దానికి రాష్ట్రం టాప్-అప్ కవరేజ్ ఇవ్వడం. మూడోది, అర్హులైన వారికి ప్రీమియం రాష్ట్రం చెల్లించి, మిగిలిన వర్గాలకు వేరుగా పథకం అమలుచేయడం. కానీ ఒక సమస్య ఉంది. ఖఓఏఏఃజలో వయో పరిమితి, బ్యాంక్ ఖాతా, ఇనీనిబవనిబి, జీనినిబీజీశ్రీ తీవనివలిజీశ్రీ వంటి షరతులు ఉన్నాయి. తెలంగాణ బడ్జెట్ ప్రసంగంలో మాత్రం "అందరికీ" అనే మాట ఉంది. కాబట్టి రాష్ట్రంపై భారం మాత్రం భారీగానే వుండొచ్చు. పేదల కోసం, గ్రామీణ భూమి లేని కుటుంబాల కోసం, అసంఘటిత కార్మికుల కోసం, ప్రమాద బీమా అవసరమున్న వర్గాల కోసం గతంలో ఇలాంటి పథకాలు వచ్చాయి. కానీ "ప్రతి కుటుంబానికి జీవిత బీమా" అనే స్థాయిలో, రాష్ట్రం అధికారికంగా పెద్ద ఎత్తున హామీ ఇవ్వడం మాత్రం తెలంగాణనే మొదటి రాష్ట్రం. అందుకే తెలంగాణ ప్రకటన రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకోనుంది. పైగా కేవలం పేదలకే పరిమితం కాకుండా మధ్యతరగతి, ఎగువ తరగతుల వారికీ బీమా అందించడం సంక్షేమ పథకాల అమలులో ఓ పెద్ద మలుపు.

### ఐదు ప్రధాన సవాళ్లు

మొదటిది కుటుంబ నిర్వచనం- కుటుంబం అంటే ఎవరెవరు? రెండోది కుటుంబ పోషకుడు గుర్తింపు- ఒక కుటుంబంలో ఇద్దరు సంపాదిస్తే? మహిళే ప్రధాన ఆదాయ వనరు అయితే? మూడోది వయస్సు, రిస్క్, ప్రీమియం భారం ? వయస్సు పరిమితి లేకుండా పెద్ద ఎత్తున కవరేజ్ ఇస్తే ప్రీమియం ఖర్చు గణనీయంగా పెరగొచ్చు.

నాలుగోది లబ్దిదారుల జాబితా ? లబ్ధిదారుల డేటాబేస్ బలంగా లేకపోతే క్లెయిమ్‌ల వద్ద వివాదాలు మొదలవుతాయి. ఐదోది, అంతకంటే ముఖ్యమైనది క్లెయిమ్ సెటిల్‌మెంట్ వేగం. ఇప్పటికే ఇలాంటి పథకం అమలవుతున్న నాగాలాండ్‌లో ఎదురవుతున్న ప్రధాన సవాలు.

మొత్తానికి పథకం విజయవంతంగా అమలైతే ఆరోగ్యశ్రీ పథకంతో రాజశేఖర్ రెడ్డికి, రైతు భీమా, రైతు బందుతో కేసీఆర్‌కి వచ్చిన మంచి గుర్తింపు రేవంత్ రెడ్డికీ వస్తుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం లాగా తెలుగు రాష్ట్రం మరోసారి దేశానికి ఆదర్శంగా నిలవగల స్థాయి ఈ అందరికీ ఉచిత జీవిత బీమా పథకానికుంది. కాబట్టి అవరోధాలు లేకుండా అమలు చేయడంలోనే రేవంత్ సర్కార్ సత్తా నిరూపితమౌతుంది.

# బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ ప్రచారం

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగే అవకాశం లేదు. అయినా పొత్తుల ఊహాగానాలు మాత్రం ఊపందుకున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నా యంటూ కొంతకాలంగా గుసగుసలు జోరందుకున్నాయి. ఇందుకు కొంతమంది నేతల వ్యాఖ్యలు కూడా కారణం. అయితే పొత్తుపై అటు బీజేపీ కానీ, ఇటు బీఆర్ఎస్ కానీ అధికారికంగా ఎలాంటి ప్రకటనలూ చేయట్లేదు. నేతల మాటలతో ఇలాంటి ఊహాగానాలు మాత్రం రోజురోజుకూ బంధంపై బలపడుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. అనంతరం జరిగిన మున్సిపల్, లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ పై పైచేయి సాధించలేకపోయింది. దీంతో కాంగ్రెస్ ను ఎదుర్కోవాలంటే బీజేపీతో కలిసి పోటీ చేస్తే బాగుంటుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటివరకూ బీఆర్ఎస్ నుంచి అధికారికంగా ఎలాంటి సంకేతాలూ లేవు. మరోవైపు బీజేపీలో కూడా కొంతమంది నేతలు బీఆర్ఎస్ తో పొత్తుపై కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఈ తరహా కామెంట్స్ చేశారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు కానీ, శాశ్వత శత్రువులు ఉండరన్నారు. గతంలో టీడీపీతో పొత్తు పెట్టుకుని, విడిపోయి, మళ్ళీ కలిసిన ఉదాహరణలను ఆయన గుర్తు చేస్తున్నారు. "నడవడానికి ఒక కాలు ఇబ్బందిగా ఉన్నప్పుడు మరో కాలు సాయం తీసుకోవడంలో తప్పులేదు" అనే సిద్ధాంతాన్ని ఆయన తెరపైకి తెచ్చారు. బీఆర్ఎస్ తో కలిస్తే తెలంగాణలో అధికారంలోకి రావడం సులభం అవుతుందనేది ఈ వర్గం ఆలోచన. అయితే బీజేపీలోనే బీఆర్ఎస్ తో పొత్తును వ్యతిరేకించే వాళ్లు కూడా ఉన్నారు. పాయల్ శంకర్ వంటి నేతలు ఈ ప్రతిపాదనను






తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బీఆర్ఎస్ ను ఒక చచ్చిన శవంతో పోలుస్తూ, ఆ పార్టీ మళ్ళీ కోలుకునే అవకాశం లేదంటున్నారు. అటువంటి పార్టీతో పొత్తు అవసరం లేదని వారు ఖరాకండిగా చెబుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని చాలాకాలంగా విమర్శిస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పైన బీజేపీ ఎమ్మెల్యే పిటిషన్ వేయడం, ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు క్లీన్ చీట్ ఇవ్వడం లాంటి వాటిని కాంగ్రెస్ ఇందుకు ఉదాహరణలుగా చెప్తోంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చే ఎన్నికల్లో ఆ రెండూ జట్టుకట్టి వచ్చినా కూడా ఓడిస్తానని ప్రకటించారు. అంతేకాదు.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించేందుకు ఆ రెండూ తప్పకుండా కలుస్తాయని హస్తం నేతలు గట్టిగా భావిస్తున్నారు. మరోవైపు బీజేపీలోని కొంతమంది కీలక నేతలు, బీఆర్ఎస్ తో పొత్తుకు అనుకూలంగా ఉన్నారని సమాచారం. బీఆర్ఎస్ కోసమే బీజేపీని ఎదగకుండా అడ్డుకుంటున్నారని కమలం పార్టీలోనే కొంతమంది నేతలు అధిష్టానానికి ఫిర్యాదులు సైతం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ తో పొత్తుకు బీజేపీ ఏ మేరకు ఒప్పుకుంటుందనేది ఆసక్తికరం. కానీ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. అవసరాలకోసం ఎవరైనా, ఎప్పుడైనా, ఎవరితోనైనా కలిసే అవకాశం ఉంటుంది. కాబట్టి బీజేపీ ? బీఆర్ఎస్ కలవచ్చు.. కలవకపోవచ్చు. ఇవన్నీ ఎన్నికల లెక్కలు, సమీకరణాలపై ఆధారపడి ఉంటుంది. అయితే ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేవు కాబట్టి ఈ పొత్తుపై ఇప్పుడే అంచనాకు రాలేం. ముమ్ముందు ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# పెట్రోల్ కష్టాలకు కారణం ఎవరు?

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో గత కొన్ని రోజులుగా ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటం సామాన్య వాహనదారులను ఇబ్బంది పెడుతోంది. రాష్ట్రంలోనూ, దేశంలోనూ తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని అటు కేంద్ర పెట్రోలియం శాఖ, ఇటు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చెబుతున్నప్పటికీ, బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడం గందరగోళానికి దారితీస్తోంది. ప్రభుత్వ లెక్కల్లో నిల్వలు పుష్కలంగా ఉన్నా, అవి వినియోగదారుడి వాహనం దాకా చేరకపోవడమే అసలు సమస్యగా మారింది. ఉన్నప్పటికీ బంకులకు చేరకపోవడానికి ప్రధాన కారణం 'సప్లై చైన్' లేదా రవాణా వ్యవస్థలో తలెత్తిన లోపాలేనని తెలుస్తోంది. చమురు కంపెనీల డిపోల నుండి బంకులకు ఇంధనాన్ని చేరవేసే ట్యాంకర్ల లభ్యత తగ్గడం లేదా రవాణా కాంట్రాక్టర్ల మధ్య తలెత్తిన సమన్వయ లోపం వల్ల సకాలంలో లోడింగ్ జరగడం లేదని చెబుతున్నారు. అయితే ముందుగానే డబ్బులు చెల్లించాలని మార్చిన నిబంధనల వల్ల కూడా.. పెట్రోల్ బంకులకు తగినంత ఇంధనం అందడం లేదనిచెబుతున్నారు. కొరత ఉందన్న చిన్నపాటి వదంతులు సోషల్ మీడియాలో వ్యాపించగానే, వాహనదారులు తమ అవసరానికి మించి ఇంధనాన్ని నింపుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా రోజూ 5 వేల లీటర్లు




అమ్ముడయ్యే బంకులో, ఒకేసారి 15 వేల లీటర్ల డిమాండ్ రావడం వల్ల నిల్వలు త్వరగా అయిపోతున్నాయి. ఇదే క్రమంలో కొంతమంది బంకు నిర్వాహకులు ధరలు పెరుగుతాయన్న ఆశతో లేదా ముందస్తు జాగ్రత్తగా స్టాక్ ఉన్నా లేదని చెబుతూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. నిల్వలు ఉన్నాయని ప్రకటనలు ఇవ్వడానికే పరిమితమైన ప్రభుత్వ యంత్రాంగం, క్షేత్రస్థాయిలో తనిఖీలను విస్మరించిందన్న విమర్శలు వస్తున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు బంకుల్లోని నిల్వలను తనిఖీ చేసి, స్టాక్ ఉండి కూడా అమ్మని వారిపై చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. డిపోల వద్ద ట్యాంకర్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేసేలా చమురు కంపెనీలతో సమన్వయం చేసుకోవడంలో విఫలమవ్వడం వల్లే ఈ అనిశ్చితి కొనసాగుతోంది. ప్రస్తుత సంక్షోభం తొలగాలంటే కేవలం ప్రకటనలు సరిపోవు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను రంగంలోకి దింపి, ప్రతి బంకులో ఉన్న నిల్వలపై పారదర్శకత తీసుకురావాలి. ట్యాంకర్ల రవాణాను యుద్ధ ప్రాతిపదికన క్రమబద్ధీకరించి, రాత్రిపూట కూడా లోడింగ్ జరిగేలా చూడాలి. ప్రజల్లో ధైర్యం నింపేలా ప్రతి బంకు వద్ద అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను డిజిటల్ బోర్డుల ద్వారా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

## ఏప్రిల్ 25న వస్తున్నాము కవిత ప్రకటన

**హైదరాబాద్ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25వ తేదీన తన పార్టీని అధికారికంగా ప్రకటించనున్నట్టు తెలిపారు. తాను సొంతంగా ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నట్లు ఇప్పటికే ఆమె పలు సందర్భాల్లో వెల్లడించడం తెలిసిందే. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించనున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ వేదికపై పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించనున్నట్లు ఆమె వివరించారు. నేడు శ్రీరామనవమి పర్వదినం కావడంతో, పార్టీకి సంబంధించిన కీలక అప్ డేట్ ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కవిత స్పందిస్తూ, "ఇప్పటివరకు మగవాళ్లు పెట్టిన పార్టీలనే చూశారు. ఇప్పుడు ఓ తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారు" అని అన్నారు. తమ పార్టీలో యువత, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తెలంగాణ జాగృతి ద్వారా ఇప్పటికే ప్రజల్లో ఉన్న కవిత, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి సొంత పార్టీతో అడుగుపెట్టనుండటం ఆసక్తి రేపుతోంది. పార్టీ విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణపై ఏప్రిల్ 25న పూర్తి స్పష్టత రానుంది.

## అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా భద్రాద్రి

**భద్రాచలం :** భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆలయ అభివృద్ధికి సంబంధించిన 3 దశల మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేశారు. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొని, దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాద్రి వైభవాన్ని చాటేలా అభివృద్ధి పనులు ఉండాలని నిర్ణయించారు. ఆగమశాస్త్ర నిబంధనలకు, ఆలయ సహజత్వానికి ఎలాంటి భంగం కలగకుండా ఈ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 2027లో రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, మొదటి దశ పనులను 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా పుష్కర ఘాట్ల నిర్మాణం, భక్తులకు అవసరమైన క్యూ లైన్లు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇప్పటికే పూర్తయిన భూసేకరణకు అనుగుణంగా సిద్ధం చేసిన పలు డిజైన్లను సీఎం రేవంత్ ఈ సందర్భంగా పరిశీలించారు. గోదావరి పుష్కరాల తర్వాత రెండో, మూడో దశల్లో ఆలయ పరిసరాల విస్తరణ, ఆధ్యాత్మిక కారిడార్ అభివృద్ధి వంటి పనులను చేపట్టనున్నారు. రాబోయే 200 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికలు ఉండాలని, భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా దశలవారీగా పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. దీనికోసం అవసరమైన నిధుల అంచనాలు, వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను ( త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## రీల్స్ పిచ్చి

**హైదరాబాద్ :** సాధారణ గృహిణిగా జీవితాన్ని ప్రారంభించి, ఇన్‌స్టా రీల్స్‌తో సోషల్ మీడియాలో గుర్తింపు తెచ్చుకుని, చివరికి ఉగ్రవాద కార్యకలాపాల్లో చిక్కుకున్న సయీదా బేగం కథ ఇది. పాతబస్తీ చంచల్‌గూడకు చెందిన 38 ఏళ్ల సయీదా బేగం, తెలియక ఉగ్రవాదుల ఉచ్చులో చిక్కుకుందా లేక వలపు వలకు బలైందా అనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. పదేళ్ల క్రితం విజయవాడకు చెందిన వ్యక్తితో సయీదాకు వివాహం జరిగింది. కానీ, మద్యానికి బానిసైన భర్త నిత్యం వేధించడంతో ఏడాది క్రితం ఆరేళ్ల కుమారుడితో కలిసి పుట్టింటికి వచ్చేసింది. ఇక్కడ స్థానికంగా ఇళ్లలో పనిచేస్తూ, తన తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచింది. ఈ క్రమంలో తనలోని గజల్స్ పాడే నైపుణ్యాన్ని, వంటలు, కుట్టుపనులను ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ రూపంలో పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. అనతికాలంలోనే ఆమెకు 30 వేల మంది ఫాలోవర్లు అయ్యారు. రీల్స్ ద్వారా డబ్బులు కూడా వస్తుండటంతో దాన్నే ఆదాయ మార్గంగా మార్చుకుంది. క్యాన్సర్‌తో బాధపడుతున్న తల్లి, రెండో పెళ్లి చేసుకోవాలని సయీదాపై ఒత్తిడి తీసుకువచ్చింది. దీంతో, తనకు ఒక తోడు కావాలంటూ సయిదా ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ పెట్టింది. ఇదే అదనుగా భావించిన విజయవాడకు చెందిన ఓ ఉగ్రవాది, తాను పోలీసునంటూ పరిచయం చేసుకున్నాడు. తన భార్యతో గొడవలున్నాయని, ఆమెను వదిలేసి తననే పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మిన సయీదా రోజూ వాట్సాప్‌లో చాటింగ్ చేసేది. సయీదాకు ఉన్న సోషల్ మీడియా ప్రభావాన్ని గమనించిన ఆ ఉగ్రవాది ఆమెను తమ కార్యకలాపాలకు ఒక అస్త్రంగా వాడుకోవాలని ప్లాన్ చేశాడు. ఆమెను కలిసి మాటలతో ఆకట్టుకుని, తమ ఉగ్రవాద సందేశాలను ఆమె ఇన్‌స్టా ఖాతా ద్వారా ప్రచారం చేసేలా ఒప్పించాడు. విదేశీ హ్యాండ్లర్ అల్-హకీమ్ షక్రూ మార్గదర్శకత్వంలో ఆమె సుమారు 7 రాష్ట్రాలకు చెందిన 42 మందితో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి తీవ్రవాద ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఆమె కార్యకలాపాలపై నిఘా పెట్టిన విజయవాడ పోలీసులు, ఇటీవల సయీదా బేగంను అదుపులోకి తీసుకున్నారు. కాగా, అరెస్టుకు ముందు ఆమె తల్లిదండ్రులు ఒక పెళ్లి సంబంధం తీసుకురాగా, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనే షరతుతో ఆమె కొన్ని మెసేజ్‌లు, రీల్స్‌ను డిలీట్ చేసినట్లు సమాచారం.

## బీర్ బాటిల్‌తో పోలీసులపై నిందితుడు దాడి

### కాల్పులు జరిపి అరెస్ట్ చేసిన తాడిపత్రి పోలీసులు

**అనంతపురం :** అనంతపురం జిల్లా తాడిపత్రిలో బాలుడి కిడ్నాప్, హత్య కేసులో పోలీసులు సాహసం చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. తాడిపత్రి నియోజకవర్గం యాడికి పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న ఒక బాలుడిని కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేసిన ఘటన కలకలం రేపింది. నిందితుడు సర్వేశ్ కుమార్, కుందన కోట గ్రామం వద్ద బాలుడిని గొంతు నులిమి, రాయి తీసి తలపై కొట్టి కిరాతకంగా ప్రాణాలు తీశాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. నేరం జరిగిన స్థలాన్ని పరిశీలించేందుకు పోలీసులు నిందితుడిని అక్కడికి తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేస్తున్న సమయంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అక్కడ పడి ఉన్న ఖాళీ బీర్ బాటిల్‌తో నిందితుడు సర్వేశ్ కుమార్ ఒక్కసారిగా పోలీసులపై దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ దాడిలో పెద్దవడుగూరు సీఐ రామసుబ్బయ్య, కానిస్టేబుల్ వెంకటేష్ గాయపడ్డారు. నిందితుడు పారిపోతుండటంతో ఆత్మరక్షణ కోసం, అతడ్ని పట్టుకునే క్రమంలో సీఐ రామసుబ్బయ్య తన సర్వీస్ రివాల్వర్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నిందితుడి కాళ్లకు బుల్లెట్లు తగలడంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం గాయపడిన పోలీసులు, నిందితుడు సర్వేశ్ కుమార్‌కు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. చిన్నారిని పొట్టనబెట్టుకున్న నిందితుడిని పట్టుకోవడంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా రాములోరి కళ్యాణం...

**ఖమ్మం :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఇదే సందర్భంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ.

## స్లో పాయిజన్ తో చంపేస్తున్నారు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరవాసుల ప్లేట్లలోకి చేరుతున్న ఆహారం స్వచ్ఛమైనది కాదు. ఓ పకడ్బందీ కల్తీ మాఫియా ప్రజలకు విషాన్ని పంచుతోంది. గత కొన్ని రోజులుగా తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ , పోలీసులు జరుపుతున్న ఆకస్మిక దాడులు సామాన్యులనుగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. బ్రాండెడ్ అవుట్‌లెట్ల నుంచి గల్లీలోని బేకరీల వరకు.. అన్నీ కల్తీ మయం అనే నిజం వెలుగు చూస్తోంది. హైదరాబాద్‌లోని కాటేదాన్, ముషీరాబాద్, బేగంబజార్ వంటి ప్రాంతాల్లో ఇటీవల జరిగిన దాడులు ఆహార రంగంలోని చీకటి కోణాన్ని బయటపెట్టాయి. మురిగిపోయిన కోడిగుడ్లతో కేకులు, డోనట్లు తయారు చేయడం.. నాసిరకం కొబ్బరి పొడిని బ్రాండెడ్ ప్యాకెట్లలో నింపి విక్రయించడం వంటి దారుణాలు వెలుగులోకి వచ్చాయి.

## బిజినెస్

### ఇన్ఫోసిస్ చేతికి ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటీ, స్ట్రాటస్




అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే హెల్త్‌కేర్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కంపెనీ ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటీ, ఇన్సూరెన్స్ కన్సల్టింగ్ టెక్నాలజీ కంపెనీ స్ట్రాటస్‌లను సుమారు రూ.5,260 కోట్లతో కొనుగోలు చేయనున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటీని 465 మిలియన్ డాలర్ల (సుమారు రూ.4,370 కోట్ల)తో ఇన్ఫోసిస్ కొనుగోలు చేయనుంది. ఇందులో ముందస్తు చెల్లింపులు, ఎర్నౌట్‌లు కలిపి ఉంటాయి. యాజమాన్య ప్రోత్సాహకాలు, నిలుపుదల బోనస్‌లు మినహాయిస్తారు. షరతులు పూర్తయిన తర్వాత, ఈ కొనుగోలు 2027 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో పూర్తికావచ్చని అంచనా. ప్రోపర్టీ అండ్ క్యాజువాల్టీ (పి అండ్ సి) టెక్నాలజీ సొల్యూషన్స్ సేవల సంస్థ స్ట్రాటస్‌ను 95 మిలియన్ డాలర్ల (సుమారు రూ.890 కోట్ల) నగదు చెల్లింపుతో కొనుగోలు చేసేందుకు ఇన్ఫోసిస్ కచ్చితమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందులో ముందస్తు చెల్లింపులు, ఎర్నౌట్‌లు కలిసి ఉంటాయి. యాజమాన్య ప్రోత్సాహకాలు, నిలుపుదల బోనస్‌లు మినహాయిస్తారు.

### నయారా ఎనర్జీ పెట్రో మంట




దేశంలోనే అతిపెద్ద ప్రయివేటు రంగ పెట్రోల్ ఇంధన రిటైలర్ నయారా ఎనర్జీ వాహనదారులకు గట్టి షాక్ ఇచ్చింది. గురువారం నుంచి ఇంధన ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్ లీటరుకు రూ.3 మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణం గా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడంతో ఆ భారాన్ని వినియోగదారులపైకి మళ్లించాలని నిర్ణయించినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ ధరల పెంపు స్థానిక పన్నులు ఆధారంగా రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటుంది. కొన్నిచోట్ల పెట్రోల్ ధర రూ.5.30 వరకు పెరిగే అవకాశం ఉంది. రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ భారత్‌లో 6,967 పెట్రోల్ పంపులను కలిగి ఉంది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులు ప్రారంభమైనప్పటి నుండి అంతర్జాతీయ చమురు ధరలు సుమారు 50 శాతం పెరిగాయి. ప్రభుత్వరంగ చమురు సంస్థలు ప్రీమియం పెట్రోల్‌పై లీటర్‌కు రూ.2.30 మేర పెంచగా.. ఇతర ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి.

# ముడి సరుకుల కొరత

## రసాయన, ఉక్కు, వస్త్ర రంగాలు కుదేలు



అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత పారిశ్రామిక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసులో తలెత్తిన ఆటంకాలు స్టీల్, అల్యూమినియం, టెక్స్‌టైల్, రసాయన రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ముడి సరుకుల రవాణా నిలిచిపోవడం, ఎల్‌పిజి, పిఎన్‌జి వంటి గ్యాస్ కొరత ఏర్పడటంతో ఉత్పత్తి వ్యయం పెరగడమే కాకుండా.. కొన్ని పరిశ్రమలు తమ ఉత్పత్తి గంటలను తగ్గించుకుంటున్నాయి. యూరప్ నుండి రావాల్సిన ఫ్లాక్స్ వంటి ముడిసరుకు నిలిచిపోవడంతో ప్రముఖ టెక్స్‌టైల్ కంపెనీలు కేవలం నెల రోజులకు సరిపడా నిల్వలతోనే కాలం వెళ్లదీస్తున్నాయి. "బెల్జియం, ఫ్రాన్స్ నుండి రావాల్సిన ముడిసరుకు ఫ్లాక్స్ కంటైనర్లు గత 20 రోజులుగా జెబల్ అలీ పోర్టులో చిక్కుకుపోయాయి. మా వద్ద కేవలం 30 రోజులకు సరిపడా స్టాక్ మాత్రమే ఉంది. మరో 10 రోజుల్లో సరఫరా పునరుద్ధరించకపోతే ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉంది" అని ఒక ప్రముఖ టెక్స్‌టైల్ బ్రాండ్ ఎగ్జిక్యూటివ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అనిశ్చితి వల్ల కంపెనీలు తమ ఉత్పత్తి గంటలను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ యుద్ధం వ్యవసాయ రంగాన్ని ఒత్తిడికి గురి చేయనుందని రసాయన రంగ విశ్లేషకులు అజరు జోషి హెచ్చరించారు. ప్రపంచ సల్ఫర్ సరఫరాలో 35 శాతం పశ్చిమాసియా నుంచే వస్తుందన్నారు.. 'ఈ సరఫరా గొలుసు దెబ్బతినడం వల్ల సల్ఫ్యూరిక్ యాసిడ్ ధరలు ఏడాది కాలంలో 80 శాతం పెరిగాయి. ఇది నేరుగా డిఎపి వంటి ఎరువుల ధరలపై ప్రభావం చూపుతుంది. ఇది కేవలం వస్తువుల ధరల సమస్య మాత్రమే కాదు. దేశ ఆహార భద్రతకే ముప్పు. ఖరీఫ్ సీజన్ ముందు ఈ ధరల పెరుగుదల రైతులకు పెను సవాలుగా మారనుంది.' అని జోషి పేర్కొన్నారు. ఇంధన కొరత కూడా పారిశ్రామిక ఉత్పత్తిని దెబ్బతీస్తోంది. 'తీవ్రమైన ఎల్‌పిజి, పిఎన్‌జి కొరత వల్ల పరిశ్రమలు మూతపడే దిశగా వెళ్తున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోకపోతే ఎంఎస్‌ఎంఇ రంగం కుప్పకూలే ప్రమాదం ఉంది" అని అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (అలెమా) ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ముడి సరుకు కొరతతో గాజు సీసాల ధరలు 20 శాతం, కార్టన్ బాక్సుల ధరలు 100 శాతం పెరగడంతో మద్యం తయారీ పరిశ్రమ కూడా భారంగా మారిందని బ్రూవర్స్ అసోసియేషన్ (బిఎఐ) తెలిపింది. ఈ సంక్షోభం ఇలాగే కొనసాగితే దీర్ఘకాలంలో సామాన్య వినియోగదారులపై ధరల భారం తప్పదని స్పష్టమవుతోందని పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## డాలర్‌కు ప్రత్యామ్నాయాలపై చమురు కంపెనీల దృష్టి



అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భారత చమురు కంపెనీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే రష్యా చమురు కొనుగోళ్లను ప్రత్యామ్నాయ కరెన్సీలలో చెల్లింపులను పెంచుతున్నాయని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారని బ్లూమ్‌బర్గ్ ఓ కథనంలో వెల్లడించింది. రష్యా విక్రేతలు కలిగి ఉన్న ఓ ప్రత్యేక విదేశీ బ్యాంకు ఖాతాలలో రూపాయలను డిపాజిట్ చేయడం ద్వారా ఈ లావాదేవీలు జరుగుతున్నాయి. ఆ తర్వాత ఆ నిధులు యూఏఈ దిర్హామ్ లేదా లేదా చైనా యువాన్‌లలోకి మార్చబడుతున్నాయి. విదేశాల్లో పరిమిత ఉనికి ఉన్న కొన్ని భారతీయ బ్యాంకులు ఈ వాణిజ్యాన్ని సులభతరం చేస్తున్నాయని సంబంధిత వ్యక్తులు తెలిపారు. దిర్హామ్, యువాన్‌తో పాటు, సింగపూర్ డాలర్, హాంకాంగ్ డాలర్‌ను కూడా కంపెనీలు పరిశీలిస్తున్నాయన్నారు. అయితే ఈ లావాదేవీలు ఆయా బ్యాంకుల సంసిద్ధతపై ఆధారపడి ఉంటాయని తెలిపారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పెంచుకోవడానికి ఈ నెల ప్రారంభంలో అమెరికా భారత్‌కు మినహాయింపు ఇచ్చింది. అమెరికా విధానాల్లో మార్పుల వల్ల వచ్చే ముప్పును తగ్గించుకోవడానికి ప్రత్యామ్నాయ కరెన్సీలలో చెల్లింపులు కోరుతున్నాయి. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందించలేదు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల చమురు బ్యారెల్ ధర 100 డాలర్లను దాటింది. ఈ క్రమంలో భారతీయ కంపెనీలు చమురు కొనుగోళ్లను పెంచాయి. అమెరికా మినహాయింపు ఇచ్చినప్పటి నుంచి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండిస్ట్రీస్ లిమిటెడ్ వంటి రిఫైనర్లు సుమారు 60 మిలియన్ బారెళ్ల రష్యా చమురును కొనుగోలు చేశాయి.

## స్పోర్ట్స్

## ఎస్ఆర్‌హెచ్ తుది జట్టు ఇదే..

# వికెట్ల వీరుడు అరంగేట్రం?

ఐపీఎల్-2026 సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైంది. మార్చి 28న టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఎస్ఆర్‌హెచ్ ఢీకొట్టనుంది. ఈ హైవోల్టేజ్ మ్యాచ్ కోసం ఆరెంజ్ ఆర్మీ అన్ని విధాల సిద్ధమైంది. అయితే ఈ మ్యాచ్‌కు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అందుబాటులో లేడు. దీంతో ఇషాన్ కిషన్ సారథ్యంలో ఎస్ఆర్‌హెచ్ బరిలోకి దిగనుంది. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ తుది జట్టు ఎలా ఉండబోతుందో అనే దానిపై ఓ అంచనా వేద్దాం. గత ఏడాదిలాగే ఎస్ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్ తమ టాప్ ఆర్డర్‌ను కొనసాగించనుంది. ఓపెనర్లుగా విధ్వంసకర ప్లేయర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలు బరిలోకి దిగనున్నారు. వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో ఇషాన్ కిషన్, నితీశ్ కుమార్ రెడ్డి బ్యాటింగ్ రానున్నారు. కిషన్ గత సీజన్‌లో మూడో స్థానంలోనే బ్యాటింగ్‌కు వచ్చి అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఇక ఐదో స్థానంలో హెన్రిచ్ క్లాసన్ బ్యాటింగ్‌కు వచ్చే ఛాన్స్ ఉంది. అదేవిధంగా జట్టులోకి కొత్తగా వచ్చిన ఆల్‌రౌండర్ లివింగ్‌స్టోన్, అనికేత్ వర్మలు ఫినిషర్ పాత్రను పోషించనున్నారు. బౌలింగ్ విభాగానికి వస్తే



ప్యాట్ కమ్మిన్స్ స్థానాన్ని ఇంగ్లీష్ ఆల్‌రౌండర్ బ్రైడన్ కార్స్‌తో భర్తీ చేసే సూచనలు కన్పిస్తున్నాయి.

**దూబే అరంగేట్రం?**

కార్స్ బంతితో పాటు బ్యాట్‌తో కూడా రాణించగలడు. హర్షల్ పటేల్, శివమ్ మావి, జయదేవ్ ఉనద్కత్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. అదేవిధంగా విధర్బ స్పిన్నర్ హర్ష్ దూబే ఈ మ్యాచ్‌లో అరంగేట్రం చేసే అవకాశముంది. అయితే గత సీజన్‌లో ఆకట్టుకున్న జేషాన్ అన్సారీ కూడా తుది జట్టు రేసులో ఉన్నాడు. కాగా రంజీ ట్రోఫీ 2024-25 సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఒక రంజీ సీజన్‌లో అత్యధిక వికెట్లు(69) వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. దీంతో గతేడాది జరిగిన మినీ వేలంలో రూ.30 లక్షల బేస్‌ప్రైస్‌కు అతడిని ఎస్ఆర్‌హెచ్ సొంతం చేసుకుంది.

**ఎస్ఆర్‌హెచ్ తుది జట్టు ఇదే**

ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, లియామ్ లివింగ్‌స్టోన్, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్స్, హర్ష్ దూబే, హర్షల్ పటేల్, శివమ్ మావి

### హార్దిక్ పాండ్యా మంచి మనసు.. ఆ 11 మందికి?




ఐపీఎల్-2026 సీజన్ ఆరంభానికి ముందు ముంబై ఇండియన్స్ కెప్టెన్, భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన మంచి మనసును చాటుకున్నాడు. ముంబైలోని వాంఖడే స్టేడియంలోని గ్రౌండ్ స్టాఫ్ ఒక్కొక్కరికి రూ.10,000 రూపాయల రివార్డును అందజేశాడు. కాగా టీ20 ప్రపంచకప్-2026కు ముందు హార్దిక్ పాండ్యా వాంఖడే స్టేడియంలో తీవ్రంగా శ్రమించాడు. ఆ సమయంలో గ్రౌండ్ స్టాఫ్ తమ పనివేళల కంటే అదనంగా శ్రమించి హార్దిక్ ప్రాక్టీస్‌కు సహకరించారు. దీంతో వారందరికీ నగదు బహుమతి ఇస్తానని పాండ్యా మాటిచ్చాడు. ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం? హార్దిక్ వారిని వ్యక్తిగతంగా కలిసి మొత్తం 11 మందికి చెక్కులను అందజేశాడు. అయితే తొలుత ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు ఇచ్చారని ప్రచారం జరిగినప్పటికీ, వాస్తవానికి అది రూ. 10,000 మాత్రమే అని తేలింది. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. దీంతో గ్రౌండ్ స్టాప్ కష్టాన్ని గుర్తించినందుకు పాండ్యాపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇక టీ20 ప్రపంచకప్‌లో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన హార్దిక్.. ఇప్పుడు ఐపీఎల్‌లో సత్తాచాటేందుకు సిద్ధమయ్యాడు. ముంబై ఇండియన్స్ జట్టును పాండ్యా నడిపించనున్నాడు. ముంబై తమ తొలి మ్యాచ్‌లో మార్చి 29 వాంఖడే వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో తలపడనుంది.

## భారత ఫుట్‌బాల్ జట్టుకు అవమానం..

# స్టేడియంలోకి అనుమతించని సిబ్బంది..!

ఆసియా కప్ క్వాలిఫయర్‌పై గురి పెట్టిన భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టుకు ఘోర అవమానం జరిగింది. ప్రాక్టీస్ మ్యాచ్ ఆడేందుకు వెళ్లిన హెడ్‌కోచ్ ఖలీద్ జమిల్ ఆటగాళ్లను స్టేడియం లోపలికి అనుమతించలేదు. ఫలితంగా మ్యాచ్‌కు ముందు జరగాల్సిన మీడియా సమావేశం జరుగలేదు. ఫుట్‌బాల్ టీమ్‌ను స్టేడియంలోకి అనుమతించక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈమధ్య కాలంలో పేలవమైన ఆటతో నిరాశపరుస్తున్న భారత ఫుట్‌బాల్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏఎఫ్‌సీ ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో హాంకాంగ్(ఎశీఅస్త్రఖశీఅస్త్ర)తో మ్యాచ్‌కు సిద్ధమవ్వాలనుకున్న బ్లూ టైగర్స్‌కు కొచ్చిలోని స్టేడియం లోపలికి అనుమతి లభించలేదు. గురువారం కోచ్ ఖలీద్ జమిల్, ముగ్గురు ఆటగాళ్లు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రాక్టీస్ చేసేందుకు వెళ్లారు. కానీ, ఆలిండియా ఫుట్‌బాల్ సంఘం బాకీ డబ్బులు చెల్లించని కారణంగా వారిని సిబ్బంది లోపలికి అనుమతించలేదు. ఈ ఘటనపై కొచ్చి ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు నవాస్ మీరన్ మాట్లాడుతూ.. అలా ఏం జరగలేదని మొదట బుకాయించాడు. చిన్న సాంకేతిక సమస్య




ఏర్పడిందని.. అందుకే కోచ్, ఆటగాళ్లను అనుమతించలేదని అతడు చెప్పాడు. అయితే.. షెడ్యూల్ ప్రకారం భారత ఆటగాళు ప్రాక్టీస్ చేసుకోవచ్చని మీరన్ వెల్లడించాడు. 'ఆసియా కప్ క్వాలిఫయర్ షెడ్యూల్ ప్రకారం జరుగుతుంది. గురువారం జరిగిన సంఘటనకు చిన్నపాటి సాంకేతిక సమస్యే కారణం. ఈ సమస్య త్వరగా పరిష్కారం కానుంది' అని మీరన్ పేర్కొన్నాడు. ఆసియా క్వాలిఫయర్స్‌లో భాగంగా మార్చి 31వ తేదీన హాంకాంగ్‌తో భారత జట్టు తలపడనుంది.



# నిజంగా ఇది నమ్మశక్యం కానీ విషయం

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పెళ్లి జరిగి అప్పుడే నెల రోజులు గడిచిపోయింది. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరిద్దరూ ఒక్కటైన సంగతి మనందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో పెళ్లి ఫొటోలను షేర్ చేస్తూ, తన మనసులోని మాటలను ఎంతో ప్రేమగా బయటపెట్టింది. "పెళ్లి జరిగి అప్పుడే ఒక నెల అయిపోయిందంటే నేను నమ్మలేకపోతున్నాను. పెళ్లి అనేది నాకు ఎప్పుడూ ఒక కలలా అనిపించేది, కానీ ఇప్పుడు అది నిజమై నెల రోజులు పూర్తి చేసుకున్నాం" అంటూ రష్మిక తన ఆనందాన్ని పంచుకుంది. ఈ పెళ్లి ప్రయాణంలో తనకు తోడుగా నిలిచిన కొందరు మహిళలను ఆమె రక్షక దేవతలు అని పిలుస్తూ కృతజ్ఞతలు తెలిపింది. ముఖ్యంగా తన స్నేహితురాలు ఐశ్య గురించి చెబుతూ.. "నువ్వు నాకు ఎన్నో ఏళ్లుగా ఒక కొండంత అండగా నిలిచావు. బయట ఎవరికీ చెప్పుకోలేని ఎన్నో విషయాల్లో నువ్వు నాకు తోడుగా ఉన్నావు. నా మనసులో బాధను ఎవరూ అర్థం చేసుకోలేకపోయినా, నువ్వు మాత్రం నా పక్కనే ఉండి ధైర్యం చెప్పేదానివి. ఈ పెళ్లి ఇంత బాగా జరగడానికి కారణం నువ్వే" అని ఎమోషనల్ అయ్యింది. ఈ పెళ్లి వేడుకను అద్భుతంగా ప్లాన్ చేసిన ప్రియ మాగంటి, అర్పిత మరియు ఈవెంట్ టీమ్‌కు కూడా రష్మిక ప్రత్యేకంగా థాంక్స్ చెప్పింది. "మా ఆలోచనలు కొంచెం వెరైటీగా, పాత పద్ధతులకు భిన్నంగా ఉన్నా సరే.. మీరు ఒక్కసారి కూడా కాదు అనకుండా మా కలను నిజం చేశారు. మా కుటుంబ సభ్యులందరికీ మీ పనితనం చాలా బాగా నచ్చింది" అని ప్రశంసలు కురిపించింది. చివరగా, "మిగతావన్నీ మర్చిపోయి ఈ రోజులను ఎంజాయ్ చేయండి అని చెప్పిన మీ అందరి వల్లే నేను ప్రశాంతంగా ఉండగలిగాను. మీరే నా చిన్న ప్రపంచం" అంటూ రష్మిక పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇక అది చూసిన నెటిజన్లు రెడ్ హార్ట్ సింబల్స్ షేర్ చేస్తున్నారు.



# అంజి సినిమా నుండి నన్ను అందుకే తీసేసారు

మెగా బ్రదర్ నాగబాబు కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. నటిగా గుర్తింపును సంపాదించుకున్న ఈమె ప్రస్తుతం వరుస సినిమాలను నిర్మిస్తూ నిర్మాతగా ముందుకు సాగుతోంది. తాజాగా ఈమె 'రాకాస' చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఈమె వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటోంది. తాజా ఇంటర్వ్యూలో భాగంగా ఈమెకు – మీరు చాలా చిన్న వయసులో ఉన్న సమయంలో చిరంజీవి హీరోగా నటించిన 'అంజి' చిత్రంలో ఒక పాత్రలో నటించారు కదా? ఆ తర్వాత ఎందుకు మీ పాత్రను చిత్రం నుండి తీసేశారు?– అనే ప్రశ్న ఎదురైంది. దానికి నిహారిక స్పందిస్తూ? 'అంజి' సినిమాలో చాలామంది చిన్న పిల్లలు ఉంటారు. అందులో నేను ఒక పాత్ర చేశాను. నాపై ఐదు నుంచి ఏడు రోజుల పాటు షూటింగ్ కూడా చేశారు. ఆ తర్వాత సినిమా కథ మారడం వల్ల అంత చిన్న పాప సినిమాలో ఉండకూడదు, కాస్త పెద్దవాళ్లు అయితే బెటర్ అనే నిర్ణయానికి మూవీ బృందం వచ్చింది. నాకు అప్పుడు సరిగ్గా మాటలు కూడా రావు. దాంతో నా పాత్రను తీసేసి వేరే వాళ్లను పెట్టుకున్నారు. ఇక నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి గారిని అనేకసార్లు కనీసం డిలీట్ చేసిన ఆ ఫుటేజ్ అయినా ఇవ్వండి సార్ అని అడిగాను. కానీ అది ఎక్కడా దొరకలేదు అని నిహారిక సమాధానం ఇచ్చింది. 'అంజి' చిత్రంలో నిహారిక తండ్రి నాగబాబు కీలక పాత్రలో నటించారు. ఇకపోతే చిరంజీవి హీరోగా రూపొందిన 'సైరా నరసింహారెడ్డి' చిత్రంలో నిహారిక ఓ చిన్న పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించింది.

## సెన్సార్ పూర్తి చేసుకున్న 'రాకాస'



సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న హర్రర్ కామెడీ చిత్రం 'రాకాస' ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'యు/ఎ' సర్టిఫికేట్ మంజూరు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. హర్రర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది. మానస శర్మ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను, రోహిణి, అనూప్ సింగ్, వాసు ఇంటూరి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, జీ స్టూడియోస్ బ్యానర్లపై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు.

# నిర్మాతగా రామ్ పోతినేని సోదరుడు?



సినిమా ఇండస్ట్రీలో హీరోలుగా కొనసాగుతున్న వారి బంధువులు కూడా పరిశ్రమలోకి అడుగుపెట్టడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంటుంది. టాలీవుడ్‌లో తనకంటూ హీరోగా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో రామ్ పోతినేని ఒకరు. ఈయన చాలాకాలంగా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. తాజా సమాచారం ప్రకారం, రామ్ పోతినేని సోదరుడు కృష్ణ పోతినేని కూడా సినిమా పరిశ్రమలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈయన నిర్మాతగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నారని సమాచారం. చాలా కాలంగా రామ్‌తో ఒక సినిమా చేయాలనే ఆలోచనలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అందుకు సరైన అవకాశం రాలేదని తెలిసింది. ఇక రామ్ పోతినేని తదుపరి చిత్రానికి కృష్ణ పోతినేని నిర్మాతగా బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని లోగి విఘ్నేష్ దర్శకత్వంలో తెరకెక్కించనున్నట్లు సమాచారం. అదే విధంగా, ఈ సినిమాలో ఫహద్ ఫాసిల్ మరియు అనిరుధ్ రవిచందర్ వంటి భారీ క్రేజ్ కలిగిన ప్రముఖులు కూడా భాగం కానున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# డాన్స్ అంటే చాలా భయం

యాంగ్రీ యంగ్ మ్యాన్ రాజశేఖర్ తాజాగా శర్వానంద్ హీరోగా రూపొందిన 'బైకర్' చిత్రంలో కీలక పాత్రలో నటించాడు. దాంతో ఈయన వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు. తాజా ఇంటర్వ్యూలో తాను హీరోగా బిజీగా కొనసాగుతున్న సమయంలో ఏ విషయంలో ఎక్కువగా ఇబ్బంది పడ్డానో చెప్పుకొచ్చాడు. రాజశేఖర్ మాట్లాడుతూ... "నేను ఎన్నో సినిమాల్లో మాస్ పాత్రల్లో నటించాను. యాక్షన్ సన్నివేశాల్లో నటించడం నాకు చాలా ఈజీగా అనిపించేది. ఎంత కష్టమైన యాక్షన్ బ్లాక్ అయినా చాలా సులువుగా చేసేవాడిని. కానీ డాన్స్ విషయానికి వస్తే మాత్రం నాకు చాలా భయం వేసేది. సాధారణంగానే నా బాడీలో రిథమ్ ఉండదు. దాంతో చిన్న చిన్న మూమెంట్స్ కూడా వేయడానికి చాలా ఇబ్బంది పడేవాడిని. కొన్ని సందర్భాల్లో డాన్స్ మాస్టర్లు నాకు ఒక స్టెప్ ఇస్తే, దానిని నేను గంటల తరబడి ప్రాక్టీస్ చేసి చేసేవాడిని. ఇక అలా ఎంతో కష్టపడి చేయడం వల్ల కొన్ని సంవత్సరాలకు డాన్స్ కాస్త ఈజీ అయ్యింది. ఏదేమైనా నా కెరీర్‌లో డాన్స్ అనేది కాస్త కష్టంగానే ఉండేది" అని రాజశేఖర్ తాజాగా చెప్పుకొచ్చాడు. ఇలా ఈ నటుడు తనకు డ్యాన్స్ రాదనే విషయాన్ని ఏమాత్రం మొహమాటం లేకుండా చెప్పడంతో, చాలామంది రాజశేఖర్ చాలా గ్రేట్... ఉన్నది ఉన్నట్లుగా క్లియర్‌గా చెప్పారని ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక ఈయన కీలక పాత్రలో నటించిన 'బైకర్' చిత్రం మంచి విజయం సాధిస్తే, రాజశేఖర్‌కు వరుసగా తెలుగు చిత్రాల్లో అవకాశాలు దక్కుతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com